విలేకరులు కావలెను

పెన్ సత్తా తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759



RNI:APTEL/2023/87729

ప్రశ్నించడం అందరి హక్కు...

# పెన్ సత్తా

PEN SATTA Telugu Daily





సంపుటి : 4 | సంచిక :17 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | గురువారం 11 జూన్ 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool




## విదేశీ పర్యటకులను రప్పించడమే లక్ష్యం

- ఐఏటీవోతో రాష్ట్ర పర్యాటక శాఖ ఒప్పందం
- విశాఖలో సెప్టెంబర్ 10 నుంచి 12 వరకు వార్షిక సదస్సు
- మంత్రి కందుల దుర్గేశ్ సమక్షంలో ఒప్పందం
- రాష్ట్ర పర్యాటకాభివృద్ధిని ప్రపంచానికి పరిచయం చేస్తామన్న మంత్రి

## దేశ గమనాన్ని మార్చిన
# మోదీ పాలన




- సరైన సమయంలో, సరైన స్థానంలో దేశానికి మోదీ సరైన నాయకుడని వ్యాఖ్య
- అధికారం కోసం కాకుండా, దేశ ప్రయోజనాల కోసమే ఎన్డీయే ఏర్పడిందని స్పష్టం
- ప్రపంచ సవాళ్ల మధ్య కూడా దేశ ఆర్థిక వ్యవస్థకు మోదీ స్థిరత్వం తెచ్చారని ప్రశంస
- మోదీ నాయకత్వంలోనే 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యం సాధ్యమని ధీమా

అమరావతి

ప్రధానిగా నరేంద్ర మోదీ 12 ఏళ్ల సుదీర్ఘ పాలనపై ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాసం రాశారు. ప్రధాని పాలనను విశ్లేషిస్తూ "ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్" పత్రికలో ఏడిటోరియల్ ఆర్టికల్ - మిగతా3లో



## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయకపోతే దేశవ్యాప్తంగా ఆందోళనలు చేస్తాం

- గురువారం పుణెలో శాంతియుత నిరసనలు
- అనంతరం లఖ్‌నవూ, అమృత్‌సర్, జైపూర్, బెంగళూరు నగరాల్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు
- జూన్ 20న దేశ రాజధానిలో మరోసారి ఆందోళన చేస్తాం
- కాక్రోచ్ జనతా పార్టీ వెల్లడి



## ఇంజినీరింగ్ డ్రాపౌట్- రూ. 4.63 కోట్ల విలువైన ఆస్తులు

- ఎమ్మెల్సీ స్థానానికి నీతిశ్ కుమారుడు నిశాంత్ నామినేషన్
- బిహార్‌లో శాసనమండలి ఎన్నికల నగారా
- పది స్థానాలకు జూన్ 18న పోలింగ్
- ఎన్‌డీఏ తరఫున 9 మంది, ఆర్‌జేడీ తరఫున ఒకరు నామినేషన్ దాఖలు

## ప్రధాని మోదీకి కేంద్ర కేబినెట్
# స్టాండింగ్ ఒవేషన్



- దేశాన్ని ఎక్కువ రోజులు పాలించిన నేతకు అభినందనలు
- ప్రధాని మోదీని అభినందిస్తూ కేంద్ర కేబినెట్ తీర్మానం
- అధిక కాలం పనిచేసిన ప్రధానిగా నిలిచినందుకు అభినందనలు
- ప్రజాసేవ అనేది సుపరిపాలనకు అత్యంత పెద్ద పరీక్ష
- వినయం, అంకితభావం, కర్తవ్య నిష్ఠ అనేవి ప్రజల నమ్మకాన్ని సంపాదించడానికి అవసరమైన సద్గుణాలు

## భగ్గుమంటున్న పీఓకే, ప్రగతి పథంలో కశ్మీర్

- నియంత్రణ రేఖ వద్ద భిన్నమైన పరిస్థితులు
- పాక్ ఆక్రమిత కశ్మీర్ ఆందోళనలు, హింసాత్మక అల్లర్లు
- ప్రగతి పథంలో భారత్‌లోని జమ్ముకశ్మీర్



## కాంగ్రెస్‌లో తృణమూల్ కాంగ్రెస్ విలీనంపై చర్చలు!?



- కాంగ్రెస్‌లో టీఎంసీ విలీనంపై వస్తున్న వార్తలు అర్థరహితం
- ఊహాగానాలకు బ్రేక్ వేసిన తృణమూల్ కాంగ్రెస్



## అమరావతికి కేంద్రప్రభుత్వ
# కీలక ప్రాజెక్టులు

- రూ.2,534 కోట్లతో సెంట్రల్ సెక్రటేరియట్ నిర్మాణం
- సీపీడబ్ల్యూడీ ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేసిన కేంద్ర కేబినెట్
- కామన్ సెంట్రల్ సెక్రటేరియట్ కోసం రూ.1,299.08 కోట్ల ప్రాజెక్టుకు ఆమోదం

అమరావతి

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి కేంద్ర ప్రభుత్వం కీలక ప్రాజెక్టులు ప్రకటించింది. సెంట్రల్ సెక్రటేరియట్ నిర్మాణానికి సంబంధించి సీపీడబ్ల్యూడీ ప్రతిపాదనలకు కేంద్ర కేబినెట్ బుధవారం ఆమోదం - మిగతా3లో

## ఇక్కడి కార్మికులకు తొలి నుంచి అండగా
# నిలిచింది వైసీపీనే



- మానవత్వం చూపించాల్సిన చోట అమానవీయంగా ప్రవర్తిస్తారా?
- ఇప్పుడు కూటమి పాలనలో వాళ్ల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందని
- వైఎస్సార్‌సీపీ హయాంలో కార్మికుల పరిస్థితి ఎలా ఉంది?.. కూటమి హయాంలో ఎలా ఉందో గమనించాలి.
- విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను వైఎస్సార్‌సీపీ అడ్డుకుంది.
- కూటమి హయాంలో.. స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల పరిస్థితి దారుణంగా ఉంది
- నాలుగు నెలల జీతాలు బకాయిలు పెట్టారు. ఉద్యోగుల జీతాలకు ప్రొడక్షన్‌కు లింకు పెట్టారు.

విశాఖపట్నం

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ కార్మికుల పరిస్థితిపై అందరూ ఆలోచించాల్సిన తరుణం వచ్చిందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. ఇక్కడి కార్మికులకు తొలి నుంచి అండగా నిలిచింది వైఎస్సార్‌సీపీనేనని.. ఇప్పుడు కూటమి పాలనలో వాళ్ల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందని అన్నారాయన. బుధవారం సెవెన్‌హిల్స్ ఆస్పత్రిలో విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రమాద బాధితులను పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. స్టీల్ ప్లాంట్ ప్రమాదం బాధాకరం. ప్రమాదంలో 9 మంది చనిపోయారు. గాయపడ్డ ఐదుగురిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. 95 శాతం కాలిన గాయాలతో ఒకరు చికిత్స పొందుతున్నారు అని ఆయన అన్నారు. వైఎస్సార్‌సీపీ హయాంలో కార్మికుల పరిస్థితి ఎలా ఉంది?.. కూటమి హయాంలో ఎలా ఉందో గమనించాలి. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను వైఎస్సార్‌సీపీ అడ్డుకుంది. ఈ విషయంలో గట్టిగా పోరాటం చేశాం. - మిగతా3లో




## భూగర్భ జలాలను పెంచేందుకు ఇస్రో ప్రాజెక్ట్

- రోడ్లపై నీళ్లు నిలవకుండా ప్లాన్?!
- భూగర్భ జలమట్టాల క్షీణతపై పెరుగుతున్న ఆందోళన
- గత ఐదేళ్లలో జిల్లాలో భూగర్భ జలమట్టం సగటున 1.5 నుంచి 2 మీటర్ల వరకు పడిపోయినట్లు అధ్యయనాలు
- రూ.50 లక్షల వ్యయంతో రీఛార్జ్ పిట్‌ల నిర్మాణం

## నేను హైదరాబాద్ రాకూడదని కొందరు నేతలు అన్నారు

- ఉత్తరాది, దక్షిణాది అనే భావన సరికాదన్న జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్
- ఉత్తరాది, దక్షిణాది అనే భావనలు పెరిగితే దేశానికి ప్రమాదకరమని వెల్లడి
- ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన పవన్



# ప్రధాని మోదీకి కేంద్ర కేబినెట్ స్టాండింగ్ ఒవేషన్

ప్రధానిగా ఎక్కువ రోజులు దేశాన్ని పాలించి రికార్డు సృష్టించిన నరేంద్ర మోదీని అభినందిస్తూ కేంద్ర మంత్రివర్గం బుధవారం ఓ తీర్మానాన్ని ఆమోదించింది. అంతేకాదు కేంద్ర మంత్రులు కేబినెట్ సమావేశంలో లేచి నిలబడి ఘనంగా ఆయనకు స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చారు. ప్రధానిగా నరేంద్ర మోదీ 4,399 రోజులు పూర్తి చేసుకున్నారు. మొదటి సార్వత్రిక ఎన్నికల తర్వాత అత్యధిక కాలం అంటే వరుసగా 4,398 రోజులపాటు ప్రధానిగా సేవలు అందించిన మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఉన్న రికార్డును ఈ రోజుతో మోదీ అధిగమించారు. ఈ నేపథ్యంలో కేబినెట్ మంత్రులు ఆయనపై ప్రశంసల జల్లు కురిపించారు.



### నాకు ఇదే అసలైన పరీక్ష!

ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ప్రధాని మోదీ స్పందిస్తూ, ప్రజాసేవ అనేది సుపరిపాలనకు అత్యంత పెద్ద పరీక్ష అని పేర్కొన్నారు. ఎక్స్‌లో ఓ సంస్కృత శ్లోకాన్ని ఆయన పోస్టు చేస్తూ దాని భావాన్ని వివరించారు. వినయం, అంకితభావం, కర్తవ్య నిష్ఠ అనేవి ప్రజల నమ్మకాన్ని సంపాదించడానికి అవసరమైన సద్గుణాలు అని అన్నారు.

"ప్రజాసేవ అనేది సుపరిపాలనకు అతిపెద్ద పరీక్ష. వినయం, అంకితభావం, కర్తవ్య నిష్ఠతో నిరంతరం పనిచేసే వ్యక్తి మాత్రమే ప్రజల విశ్వాసాన్ని పొందుతాడు. 'సదనురక్తప్రకృతిః ప్రజాపాలనతత్పరః వినీతాత్మా హి నృపతిర్భూయసీ శ్రియమశ్నుతే'- దీని అర్థం ఏమిటంటే, ఎవరైతే ఎల్లప్పుడూ ప్రజల సంరక్షణకు అంకితమవుతారో, వినయపూర్వకమైన మనస్తత్వం కలిగిన ఆ పాలకుడే మరింత గొప్ప సంపదను, శ్రేయస్సును పొందుతాడు."

### స్వతంత్ర భారత చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయం!

ప్రధాని మోదీ సాధించిన ఈ ఘనతపై ఎన్‌డీఏ నేతలతోపాటు, వివిధ దేశాల నేతలు, పలు రంగాల ప్రముఖులు నుంచి అభినందనలు తెలియజేశారు. మాజీ రాష్ట్రపతి రామ్?నాథ్ కోవింద్ మాట్లాడుతూ, "మోదీ 12 ఏళ్ల పాలనా కాలాన్ని స్వాతంత్ర్య భారతదేశ చరిత్రలో ఒక గొప్ప మైలురాయి" అని అభివర్ణించారు. వలస రాజ్యాల పాలన వల్ల భారతీయులలో నాటుకుపోయిన న్యూనతా భావాన్ని దూరం చేయడానికి మోదీ సర్కార్ చేసిన కృషిని ఆయన కొనియాడారు.

### ప్రత్యేక ప్రార్థనలు

ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కేంద్ర మంత్రులు ధర్మేంద్ర ప్రధాన్, మన్సుఖ్ మాండవీయ, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్త సహా వివిధ రాష్ట్రాలకు చెందిన పలువురు బీజేపీ నేతలు ప్రధాని మోదీ తరఫున ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దేవాలయాల్లో మోదీ తరఫున పూజలు నిర్వహించారు. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్? సింగ్ చౌహాన్? మాట్లాడుతూ, భారత్?లో అత్యధిక కాలం సేవలు అందించిన ఎన్నికైన ప్రధానిగా మోదీ నిలవడంపై ప్రశంసలు కురిపించారు. ఇది మోదీ పట్ల కోట్లాది మంది భారతీయుల ప్రేమ, నమ్మకం, అపారమైన ప్రజా మద్దతుకు నిదర్శనమని అన్నారు. ప్రధాని మోదీ సాగించిన ఈ 4,399 రోజుల ప్రయాణం శక్తివంతమైన, సంపన్నమైన, అభివృద్ధి చెందిన, స్వయంసమృద్ధ (ఆత్మనిర్భర్?) భారత్ నిర్మాణంలో ఒక 'సువర్ణ అధ్యాయం' అని ఆయన కొనియాడారు.

భారత్?ను అత్యధిక కాలం పాలించిన ప్రధానిగా మోదీ రికార్డు సృష్టించిన నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ప్రపంచ వేదికపై భారత్ ఎదుగుదలకు మోదీ చేస్తున్న అపారమైన కృషిని మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం కొనియాడారు. ఇక భారత్?లో అమెరికా రాయబారిగా ఉన్న సెర్గియో గోర్? కూడా మోదీపై ప్రశంసలు కురిపించారు. "భారత్?లో అత్యధిక కాలం ఎన్నికైన ప్రధానిగా బాధ్యతలు నిర్వహించిన నరేంద్ర మోదీకి అభినందనలు. ఈ ఘనత దశాబ్దాలుగా ఆయన అంకితభావంతో చేసిన ప్రజాసేవకు, బలమైన నాయకత్వానికి నిదర్శనం. ఆయనకు నా హృదయపూర్వక అభినందనలు" అని అన్నారు.

# భూగర్భ జలాలను పెంచేందుకు ఇస్రో ప్రాజెక్ట్

ఛత్తీస్‌గఢ్‌లోని పారిశ్రామిక జిల్లా కోర్బాలో భూగర్భ జలమట్టాల క్షీణిస్తుండడంతో భూగర్భ జల పునరుద్ధరణ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో), నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ అఫైర్స్ (ఎన్‌ఐయూఏ) సహకారంతో దీనిని చేపట్టింది. భారీ బొగ్గు గనులు, విద్యుత్ ప్లాంట్ల కార్యకలాపాల కారణంగా గత ఐదేళ్లలో జిల్లాలో భూగర్భ జలమట్టం సగటున 1.5 నుంచి 2 మీటర్ల వరకు పడిపోయినట్లు అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అమృత్ 2.0 మిషన్ కింద కోర్బాను ఎంపిక చేసి భూగర్భ జల వనరుల నిర్వహణ, పట్టణ భూగర్భ జల వనరుల పునరుద్ధరణ ప్రాజెక్టులను అమలు చేస్తున్నారు. ఇది ఎలా సాగుతుందంటే?

### ఇస్రో సహకారంతో రీఛార్జ్ పిట్

మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భూగర్భ జలమట్టం అత్యల్పంగా ఉన్న పది ప్రాంతాలను గుర్తించి, రూ.50 లక్షల వ్యయంతో రీఛార్జ్ పిట్‌లను నిర్మించారు. ఈ ప్రాజెక్టు ద్వారా భూగర్భ జల మట్టాన్ని పెంచడం, వర్షపు నీటిని సంరక్షించడం, పట్టణాల్లో రోడ్లపై నీరు నిలిచిపోవడాన్ని తగ్గించడం, తాగునీటి సరఫరాను స్థిరంగా కొనసాగించడం, బోర్‌వెల్‌లు ఎండిపోకుండా నివారించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు అధికారులు. జిల్లాలోని ఘంటాఘర్ సమీపంలోని సియాన్ సదన్, పంప్ హౌస్ సహా పది ప్రదేశాలను ఈ ప్రాజెక్ట్? కోసం ఎంపిక చేశారు. ఈ ప్రదేశాల్లో భూగర్భ జలమట్టం చాలా తక్కువగా ఉందని, ఈ ప్రాజెక్ట్ పూర్తయితే పట్టణ ప్రాంతాల్లో భూగర్భ జలమట్టాలను పెంచడానికి సహాయపడుతుందని అన్నారు.

### భూగర్భ జలవనరుల్లోకి చేరేలా

ఈ ప్రాజెక్టులో భాగంగా జల వనరులను పునరుద్ధరించడానికి అనువైన ప్రదేశాలను గుర్తించడానికి ఇస్రో ఉపగ్రహ డేటా, రిమోట్ సెన్సింగ్ సాంకేతికతలను వినియోగించారు. దీని ద్వారా నీరు భూమిలో ఎంత లోతుకు ఇంకుతుందో నిర్ధారించొచ్చు. ఎంపిక చేసిన ప్రాంతాల్లో ఆధునిక రీఛార్జ్ పిట్‌లు, ఇంజెక్షన్ బావులు, ఇంకుడు గుంతలు సైతం నిర్మిస్తున్నారు. ఘంటాఘర్‌లోని సియాన్ సదన్ సమీపంలో సుమారు 100 నుంచి 120 అడుగుల లోతుతో ఇంజెక్షన్ బోర్‌వెల్‌లు తవ్వి, వర్ష కాలంలో వచ్చే నీటిని వాటిలోకి మళ్లించే ఏర్పాట్లు చేశారు. ఇంకా నీరు భూగర్భంలోకి వెళ్లే ముందు శిథిలాలు, మట్టి, రసాయనాలను తొలగించేందుకు సరైన వడపోత వ్యవస్థను అమర్చారు. ఇందుకోసం ఒక మీటరు మందంతో కంకర, ఇసుక పొరలు పోసి నీరు వడపోసి భూగర్భ జలవనరుల్లోకి చేరేలా ఆ వ్యవస్థను రూపొందిచారు. ఈ పట్టణ నీటి నిర్వహణ పద్ధతిని "షాల్లో ఆక్విఫర్ మేనేజ్‌మెంట్" అంటారు. ఇది తగ్గిపోతున్న భూగర్భ జల మట్టాలను మెరుగుపరచడానికి పట్టణాల్లో నీరు నిలిచిపోకుండా నివారించడానికి దీనిని ఉపయోగిస్తారు.

### ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం ఇదే

కోర్బాలో సాధారణంగా భూగర్భ జలమట్టం ఉపరితలం నుంచి 3 నుంచి 12 మీటర్ల లోతులో ఉన్నా, బొగ్గు గనులు, పారిశ్రామిక ప్రాంతాలతో వేసవి కాలంలో అది 20 మీటర్ల వరకు పడిపోతుందని అధికారులు చెబుతున్నారు. భారీ వర్షాల సమయంలో రోడ్లపై నీరు నిలిచిపోయే సమస్యలను కూడా ఈ రీఛార్జ్ గుంతలు తగ్గిస్తాయని అధికారులు భావిస్తున్నారు. ముఖ్యంగా భూగర్భ జలమట్టాల పునరుజ్జీవనమే ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యమని తెలిపారు. దీని ద్వారా పట్టణ ప్రాంతాల్లో నీటి భద్రత మెరుగుపరచడమే కాకుండా భవిష్యత్తులో నీటి కొరతను కూడా గణనీయంగా తగ్గించవచ్చని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశుతోష్ పాండే తెలిపారు.

### రూ. 50 లక్షల వ్యయం

ఇస్రో, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ అఫైర్స్ సహకారంతో వీటిని నిర్మిస్తున్నట్లు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశుతోష్ పాండే తెలిపారు. ఈ ప్రాజెక్ట్ కోసం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పది ప్రదేశాలను గుర్తించగా, ప్రస్తుతం నిర్మాణ పనులు జరుగుతున్నాయని చెప్పారు. దీని మొత్తం వ్యయం రూ. 50 లక్షలని, ఆరు ప్రాంతాల్లో నిర్మాణం ఇప్పటికే పూర్తవగా, మిగిలిన చోట్ల పనులు కొనసాగుతున్నాయన్నారు. ఈ ప్రాజెక్ట్ భూగర్భ జల మట్టాన్ని పెంచడంలో ఖచ్చితంగా సహాయపడుతుందన్నారు.

# ఇంజినీరింగ్ డ్రాపౌట్- రూ. 4.63 కోట్ల విలువైన ఆస్తులు

బిహార్ మాజీ సీఎం నీతీశ్ కుమారుడు నిశాంత్ కుమార్ చదువు గురించి కీలక విషయం బయటొచ్చింది. నిశాంత్ ఇంజినీరింగ్ విద్యను మధ్యలోనే ఆపేసినట్లు తెలిసింది. జూన్ 18న జరగనున్న బిహార్ శాసనమండలి ఎన్నికలలో పోటీ చేసేందుకు నిశాంత్ కుమార్ సహా మొత్తం 10 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలో నిశాంత్ ఎన్నికల అఫిడవిట్‌లో తన విద్య, ఆస్తులను పొందుపర్చారు.



### నిశాంత్ కుమార్ ఆస్తులు ఎంతో తెలుసా?

మంత్రి నిశాంత్ కుమార్ రూ. 4.63 కోట్ల విలువైన చరాస్తులు, స్థిరాస్తులను కలిగి ఉన్నారు. ఇందులో రూ. 17,409 నగదు, రూ. 72,22,805 విలువైన ఫిక్స్‌డ్ డిపాజిట్ (ఎఫ్‌డీ) ఉన్నాయి. అలాగే నిశాంత్ మ్యూచువల్ ఫండ్స్, పోస్ట్ ఆఫీస్‌లోని నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్(ఎన్‌ఎస్‌సీ)లో పెట్టుబడులు పెట్టారు. హ్యుందాయ్ గ్రాండ్ ఐ10, కియా సెల్టోస్ కార్లు ఉన్నాయి. వీటితో పాటు పట్నాలోని నలంద, కంకర్బాగ్, షేక్‌పురా, జగన్‌పురా ప్రాంతాలలో భూమి, ఫ్లాట్లు ఉన్నాయి. నిశాంత్‌పై ఎటువంటి క్రిమినల్ కేసులు లేవు.

### ఇంజినీరింగ్ విద్యను మధ్యలో ఆపేసిన నిశాంత్

నిశాంత్ తన ఉన్నత విద్యను పూర్తి చేయలేదు. ఆయన 1998లో పట్నా సైన్స్ కాలేజీలో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. ఆ తర్వాత రాంచీలోని ప్రతిష్ఠాత్మక బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మెస్రాలో బ్యాచిలర్ ఆఫ్ ఇంజినీరింగ్ కోర్సులో చేరారు. అయితే మొత్తం ఎనిమిది సెమిస్టర్లలో ఐదు మాత్రమే పూర్తి చేశారు. 2001లో మధ్యలోనే చదువు మానేయడంతో ఆ కోర్సును పూర్తి చేయలేకపోయారు. దీంతో ఇంజినీరింగ్ డ్రాపౌట్‌గా నిలిచారు.

### తండ్రి రాజీనామాతో రాజకీయాల్లోకి

బిహార్ సీఎంగా ఉన్న నీతీశ్ కుమార్ ఆ పదవికి రాజీనామా చేసి రాజ్యసభకు వెళ్లడంతో నిషాంత్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు. ఆ తర్వాత సమ్రాట్ చౌధరీ మంత్రివర్గంలో ఆరోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అలాగే జేడీయూను బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నారు.

### రూ.19.44 కోట్ల ఆస్తులున్న పవన్ సింగ్

మరోవైపు, భారతీయ జనతా పార్టీకి చెందిన పవన్ సింగ్ ఎమ్మెల్సీ పదవి కోసం నామపత్రాలు దాఖలు చేశారు. ఆ ఎన్నికల అఫిడవిట్‌లో తన ఆస్తుల వివరాలను పొందుపర్చారు. పవన్ సింగ్ రూ. 19.44 కోట్ల విలువైన చరాస్తులు, స్థిరాస్తులను కలిగి ఉన్నారు. ఆయన వద్ద టయోటా ఫార్చ్యూనర్ లెజెండర్, ల్యాండ్ క్రూయిజర్, మహీంద్రా థార్, స్కార్పియో వంటి కార్లు ఉన్నాయి. సుజుకి స్కూటర్ ఉంది. పవన్ సింగ్‌పై ఆరు కేసులు నమోదయ్యాయి. పట్నా, ఆరా, లఖ్‌నవూ, ముంబయిలలో భూమి, వాణిజ్య భవనాలు, ఫ్లాట్లు ఉన్నాయి. అలాగే రూ. 70 లక్షల విలువైన బంగారం కూడా ఉంది.

బీజేపీకి చెందిన మరో అభ్యర్థి సంజయ్ మయూఖ్‌కి టాటా సఫారీ కారు, 100 గ్రాముల బంగారంతో సహా రూ. 1.76 కోట్ల విలువైన చరాస్తులు ఉన్నాయి. అనుమతి లేకుండా ఊరేగింపు నిర్వహించడం, రోడ్డుపై బైఠాయించడం వంటి ఆరోపణలపై పట్నా పోలీస్ స్టేషన్‌లో ఆయనపై ఓ కేసు నమోదైంది. మరో భారతీయ జనతా పార్టీ నేత అనిల్ ఠాకూర్ తన వద్ద 100 గ్రాముల బంగారం, 600 గ్రాముల వెండి ఉన్నట్లు ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారు. రూ. 71,000 విలువైన వ్యవసాయ భూమి ఉన్నట్లు వెల్లడించారు. రూ. 60,000 నగదు, రూ. 1,63,000 బ్యాంక్ డిపాజిట్లు ఉన్నట్లు స్పష్టం చేశారు. అలాగే రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్, మారుతి డిజైర్ కారు ఉన్నట్లు వెల్లడించారు.

### భారతీ మోహతా ఆస్తులెంతంటే?

జేడీయూ అభ్యర్థి భారతీ మెహతా ఎన్నికల అఫిడవిట్‌లో తన ఆస్తుల వివరాలను ప్రకటించారు. తన వద్ద 620 గ్రాముల బంగారం, 700 గ్రాముల వెండి, రూ. 67,000 విలువ చేసే వజ్రం ఉందని పేర్కొన్నారు. నివాస గృహం (ఫ్లాట్), వ్యవసాయ భూమి, టయోటా ఇన్నోవా కారు ఉన్నట్లు భారతీ మోహతా తెలిపారు. మరో జేడీయూ క్యాండిడేట్ లాలన్ ప్రసాద్ వద్ద రూ. 5.60 లక్షల విలువైన చరాస్తులు, రూ. 14.90 లక్షల విలువైన స్థిరాస్తులు ఉన్నాయి. అలాగే 2007లో కొనుగోలు చేసిన మోటార్ సైకిల్, రూ. 1,00,000 విలువైన బంగారు ఉంగరం ఉంది.

### ఆర్‌జేడీ అభ్యర్థిపై 8 క్రిమినల్ కేసులు

మరోవైపు, ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న ఆర్‌జేడీ నాయకుడు సునీల్ సింగ్ తన వద్ద రూ. 10.87 కోట్ల విలువైన చర, స్థిరాస్తులు ఉన్నట్లు వెల్లడించారు. అలాగే మారుతి ఎస్టీమ్, హ్యుందాయ్ కార్లతో పాటు రూ. 61 లక్షల విలువైన ఆభరణాలు ఉన్నాయని స్పష్టం చేసారు. డబుల్ బారెల్ బ్రీచ్ లోడింగ్ షాట్‌గన్, రివాల్వర్ కూడా ఉన్నట్లు ప్రకటించారు. తనపై ఎనిమిది క్రిమినల్ కేసులు నమోదయ్యాయని అఫిడవిట్‌లో పొందుపర్చారు. కాగా, బిహార్ శాసనమండలిలో 10 స్థానాలు ఖాళీ అయ్యాయి. వాటి కోసం నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్‌డీఏ) తొమ్మిది మంది అభ్యర్థులను బరిలోకి దింపగా, ప్రతిపక్ష రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్‌జేడీ) ఒక అభ్యర్థిని పోటీలో నిలిపింది. దాదాపుగా వీరందరూ గెలుపు లాంఛనమే. ఎటువంటి పోటీ లేకపోవడంతో ఏకగ్రీవంగా ఎన్నిక కానున్నారు.

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయకపోతే దేశవ్యాప్తంగా ఆందోళనలు చేస్తాం

జాతీయ పరీక్షల నిర్వహణలో వైఫల్యాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, లేదంటే దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే వెల్లడించారు. గురువారం పుణెలో శాంతియుత నిరసన చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం లఖ్‌నవూ, అమృత్‌సర్, జైపుర్, బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాల్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన స్పష్టంచేశారు. అయితే, వచ్చే శనివారం నాటికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయకపోతే జూన్ 20నుంచి దేశ రాజధానిలోని జంతర్ మంతర్ వద్ద నిరవధిక నిరాహార దీక్ష చేస్తామని అభిజీత్ తెలిపారు.

### యువత భారీ సంఖ్యలో తరలిరావాలి!

ఈ ఆందోళనకు దేశం నలుమూలల నుంచి విద్యార్థులు, యువత భారీ సంఖ్యలో తరలిరావాలని అభిజీత్ పిలుపునిచ్చారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా పత్రాన్ని తీసుకునేంతవరకు ఎవరూ కూడా దిల్లీ నుంచి వెనక్కి తిరిగే ప్రసక్తే లేదని, తాను స్వయంగా ఈ ఆందోళనను ముందుండి నడిపిస్తానని ప్రకటించారు. పరీక్ష నిర్వహణలో జరుగుతున్న లోపాలపై యువత ఎంతమాత్రం నిశ్శబ్దంగా ఉండేందుకు సిద్ధంగా లేరని ఆయన స్పష్టం చేశారు. నీట్ పరీక్ష వాయిదా పడటంతో విద్యార్థులు మనస్తాపానికి గురై ఆత్మహత్యలు చేసుకున్నారని, ఇది బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. నీట్‌తో పాటు సీబీఎస్?ఈలో జరుగుతున్న అక్రమాల వల్ల దేశవ్యాప్తంగా కోటి మందికి పైగా విద్యార్థులు నష్టపోయారని, ఈ పరిస్థితికి బాధ్యత వహించేందుకు కేంద్రంలో ఎవరూ ముందుకు రావడం లేదని మండిపడ్డారు.

### పుణె నిరసన కార్యక్రమంలో సోనమ్ వాంగ్‌చుక్

భవిష్యత్తులో వైద్యులుగా మారి ప్రజల ప్రాణాలు కాపాడాల్సిన విద్యార్థులే ఈ విద్యా వ్యవస్థ వల్ల ప్రాణాలను కోల్పోతున్నారని అభిజీత్ దిప్కే దుయ్యబట్టారు. భారత విద్యా వ్యవస్థ విశ్వసనీయతను కాపాడటానికి, వ్యవస్థాగత వైఫల్యాల మూల్యాన్ని ఏ విద్యార్థీ చెల్లించాల్సిన పరిస్థితి రాకుండా చూడటానికి చేపట్టిన ఉద్యమంగా దీన్ని అభివర్ణించారు. అయితే, గురువారం పుణెలో జరిగే నిరసన కార్యక్రమంలో సామాజిక ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ పాల్గొంటారని దీప్కే తెలిపారు. గత శనివారం జంతర్? మంతర్? వద్ జరిగిన నిరసనల్లోనూ సోనమ్? పాల్గొన్నారు. అంతేకాదు, ఆ నిరసనల్లో భాగంగా అభిజీత్‌ను కానీ, సీజేపీ సభ్యులను కానీ పోలీసులు అరెస్టు చేస్తే, 42 రోజుల పాటు నిరాహార దీక్ష చేపడతానని ఆయన హెచ్చరించారు.

### జంతర్‌మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ ధర్నా

ఇదిలా ఉండగా, నీట్ పేపర్ లీక్, సీబీఎస్ఈ ఓఎస్ఎం వ్యవస్థలో అవకతవకల నేపథ్యంలో గత శనివారం దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద కాక్రోచ్? జనతా పార్టీ ధర్నా నిర్వహించింది. అభిజీత్? పిలుపుమేరకు వేలాదిమంది యువత నిరసన వేదిక వద్దకు తరలివచ్చి, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని నినాదాలు చేశారు. అయితే, ఈ నిరసనలో దాదాపు 7,000 మంది పాల్గొన్నారని అభిజీత్? దీప్కే ఇటీవల పేర్కొన్నారు. ప్రధాన్‌తో రాజీనామా చేయించాల్సిన బాధ్యతను ప్రధాని తీసుకోవాలన్నారు. దేశంలో ఎన్నికలు గత దశాబ్దకాలంగా హిందూ-ముస్లిం ఎజెండాగా ఉన్నాయని, ఈ ధోరణికి స్వస్తి పలికి, నిరుద్యోగాన్ని ప్రధాన సమస్యగా పరిగణించాలని ఆయన స్పష్టం చేశారు. పొరుగు దేశాల్లో జరిగిన ఉద్యమాలతో 'కాక్రోచ్' ఉద్యమాన్ని పోలుస్తున్నారని, తమ ఉద్యమం కేవలం 'జెన్ జీ'ల కోసమే ప్రత్యేకమని దీప్కే పేర్కొన్నారు.

## భగ్గుమంటున్న పీఓకే, ప్రగతి పథంలో కశ్మీర్

భారత్, పాకిస్థాన్‌లను విడదీసే నియంత్రణ రేఖ ఇరువైపుల పరస్పర భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్ ఆందోళనలు, హింసాత్మక అల్లర్లతో అట్టుడుకుతుంటే భారత్‌లోని జమ్ముకశ్మీర్ మాత్రం ప్రగతి పథంలో దూసుకెళుతోంది. ాాఖలో ప్రజలపై సైన్యం దమనకాండలో పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయిన రోజే కశ్మీర్ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించేలా అత్యంత సంక్లిష్టమైన టన్నెల్ నిర్మాణంలో కీలక పురోగతి నమోదైంది. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో నిరసనలను అణిచివేసేందుకు పాకిస్థాన్ భద్రతా దళాలు జరిపిన కాల్పుల్లో పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారు. ాాఖలోని రావలాకోట్, ముజఫరాబాద్, మీర్పూర్ వంటి పట్టణాలు అశాంతి, అరెస్టులు, హత్యలతో అట్టుడుకుతున్నాయి. ఈ ప్రాంతంలో పాక్ ప్రభుత్వ ఆధిపత్యాన్ని స్థానికులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. సరిగ్గా అదే సమయంలో అక్కడికి వంద కిలోమీటర్ల దూరంలో ఉన్న భారత జమ్ముకశ్మీర్‌లో 'జోజిలా టన్నెల్' నిర్మాణంలో కీలక ఘట్టం పూర్తికావడంతో ఇంజినీర్లు సంబరాలు చేసుకున్నారు. హిమాలయ లోతుల్లో వ్యూహాత్మక జోజిలా టన్నెల్ 'బ్రేక్‌త్రూ'ను మంగళవారం ఘనంగా జరుపుకొన్నారు. పూర్తయిన తర్వాత ఆసియాలోనే అత్యంత పొడవైన ద్విముఖ సొరంగంగా ఇది రికార్డు సృష్టించనుంది. జమ్ముకశ్మీర్‌ను లద్దాఖ్‌తో అనుసంధానించే ఈ సొరంగం అన్ని కాలాల్లోనూ ప్రయాణానికి అనుకూలంగా ఉంటుంది. ఇలా నియంత్రణ రేఖకి ఇరువైపులా ఉన్న కశ్మీర్‌లో పరస్పర భిన్నమైన పరిస్థితులకు ఈ రెండు ఘటనలే సజీవ సాక్ష్యం. 1947లో పాకిస్థాన్ దుశ్చర్యల కారణంగా విడిపోయిన ఈ రెండు ప్రాంతాల ప్రస్తుత వాస్తవ పరిస్థితులను ఈ ఘటనలు కళ్లకు కడుతున్నాయి. జమ్ముకశ్మీర్, లద్దాఖ్, గిల్గిత్-బాల్టిస్థాన్, షక్స్‌గామ్ లోయలు భారత్‌లో అంతర్భాగం కాగా 1947 నుంచి పాకిస్థాన్ కొన్ని ప్రాంతాలను ఆక్రమించుకుని దురాగతాలకు పాల్పడుతోంది. పాలనలో పాక్ సైన్యం ఆధిపత్యం, నిత్యావసరాల ధరల పెరుగుదల, విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ పీవోకే ప్రజలు చాలా ఏళ్లుగా నిరసనలు తెలుపుతూనే ఉన్నారు. ప్రస్తుత ఆందోళనలకు నాయకత్వం వహిస్తున్న జేఏఏసీ కూడా ఆర్థిక కష్టాలకు వ్యతిరేకంగానే ఉద్భవించింది. పిండి, కరెంటు సబ్సిడీ ఇవ్వాలని, రాజకీయ సంస్కరణలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ 2024, 2025లో తీవ్ర ఆందోళనలు జరిగాయి. వీటిని పాక్ భద్రతా బలగాలు టియర్ గ్యాస్, తూటాలతో దారుణంగా అణిచివేశాయి. అనేకమంది ప్రాణాలు బలి తీసుకున్నాయి. ఈ నిరసనల్లో పాక్ నుంచి తమకు స్వాతంత్ర్యం కావాలంటూ స్థానికులు నినాదాలు చేశారు. పీఓకేలోని వనరులను దోచుకుంటూ, పాక్ అవలంబిస్తున్న అణచివేత విధానాల ఫలితమే ఈ అశాంతి, హింస అని భారత్ స్పష్టం చేసింది. మరోవైపు గడిచిన దశాబ్ద కాలంగా జమ్ముకశ్మీర్ ప్రగతి ప్రథంలో పరుగులు పెడుతోంది. 2019లో ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్ముకశ్మీర్‌లో పెట్టుబడులు, మౌలిక సదుపాయాల కల్పన భారీగా పెరిగింది. పెద్దఎత్తున జాతీయ రహదారులు, సొరంగాలు, రైల్వేలు, విద్యుత్ ప్రాజెక్టులు, పర్యాటక మౌలిక సదుపాయాలపై కేంద్రం భారీగా పెట్టుబడులు పెడుతోంది. 2021కి ముందు కేవలం 450 కోట్లుగా ఉన్న వార్షిక పెట్టుబడులు 2025-26 నాటికి 5వేల 824 కోట్లకు చేరాయి. లక్షా 60వేల కోట్లకు పైగా పెట్టుబడి ప్రతిపాదనలు ప్రభుత్వానికి అందాయి. 2020లో ఇక్కడ 69 స్టార్టప్‌లు మాత్రమే ఉండగా, ప్రభుత్వ ప్రత్యేక విధానాలు, ఇంక్యుబేటర్లు, సీడ్-ఫండింగ్ మద్దతుతో 2025-26 నాటికి ఆ సంఖ్య 13వందలు దాటింది.

జెడ్-మోర్ టన్నెల్, చీనాబ్ రైల్వే బ్రిడ్జి, కొత్త హైవేలు ఇక్కడి ప్రగతికి నిదర్శనాలు. మంచు కొండలు, పచ్చని లోయల నుంచి. వందేభారత్ రైళ్లు పరుగులు తీయడం కొన్నేళ్ల క్రితం ఊహకు కూడా అందని దృశ్యం ఇప్పుడు కనిపిస్తోంది. కశ్మీర్‌లో కనిపిస్తున్న ఈ స్పష్టమైన అభివృద్ధి పాకిస్థాన్‌కు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. అందుకే పహల్గామ్ లాంటి దాడుల ద్వారా అశాంతిని సృష్టించేందుకు ప్రయత్నిస్తోందని భద్రతా విశ్లేషకులు చెబుతున్నారు.

## కాంగ్రెస్‌లో తృణమూల్ కాంగ్రెస్ విలీనంపై చర్చలు!?

తృణమూల్ కాంగ్రెస్? పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేయనున్నారని వస్తున్న వార్తలను మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ వర్గాలు బుధవారం ఖండించాయి. తమకు అలాంటి ఆలోచన ఏదీ లేదని స్పష్టం చేశాయి. మంగళవారం టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ, కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ మధ్య భేటీ జరిగింది. అంతకు ముందు రోజు దిల్లీలో జరిగిన ఇండియా కూటమి సమావేశంలో వీరిద్దరూ ఆలింగనం చేసుకున్న ఒక ఫొటోను కాంగ్రెస్ పార్టీ విడుదల చేసింది. అయితే ఆ ఇరువురు మహిళా నేతల సమావేశానికి సంబంధించిన వివరాలను మాత్రం ఇరుపార్టీలు అధికారికంగా వెల్లడించలేదు. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్?లో టీఎంసీ విలీనంపై ఊహాగానాలు ఊపందుకున్నాయి. అయితే కాంగ్రెస్?లో తృణమూల్ కాంగ్రెస్? విలీనం కానుందనే ప్రచారాన్ని ఒక సీనియర్? టీఎంసీ నేత తోసిపుచ్చారు. వీటిని ఆధార రహితమైన వార్తలుగా అభివర్ణించారు. "విలీనం గురించి మాకు ఎలాంటి సమాచారం లేదు. దీనిపై వస్తున్న వార్తలు అన్నీ అవాస్తవాలు" అని తేల్చిచెప్పారు. అటు కాంగ్రెస్ పార్టీ సైతం ఈ ప్రచారాన్ని ఖండించింది.

# అమరావతి అభివృద్ధికి మరో కీలక మైలురాయి పెమ్మసాని.

- రూ.2,534 కోట్లతో ప్రభుత్వ, ఉద్యోగుల నివాస, కార్యాలయాలకు కేంద్ర కేబినెట్ ఆమోదం.
- 2018లో ప్రారంభ మైన ప్రతిపాదనలకు ఎట్టకేలకు ఆర్థిక అనుమతులు.
- రెండేళ్లపాటు నిరంతర ఫాలోఅప్ ఫలితం.
- అమరావతి పై కేంద్రం, కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం పెమ్మసాని.



**న్యూ ఢిల్లీ:** అమరావతిలో కామన్ సెంట్రల్ సెక్రటేరియట్, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల నివాస సముదాయాల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రూ. 2,534 కోట్ల నిధులను మంజూరు చేసింది. ఈ నిర్మాణాల బాధ్యతను కూడా కేంద్ర ప్రజా నిర్మాణ శాఖ చేపట్ట నుంది అని గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ బుధవారం స్పష్టం చేశారు. దిల్లీ లోని ఏపీ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజ్యసభ ఎంపీ అభ్యర్థి సానా సతీష్ తో కలిసి పెమ్మసాని విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ 2018 లో అమరావతిలో కామన్ సెంట్రల్ సెక్రటేరియట్, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల నివాస సముదాయాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపిందన్నారు. 2019 లో తెలుగుదేశం ప్రభుత్వం మారి, వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ ప్రతిపాదనలు ముందుకు సాగకుండా నిలిచిపోయాయన్నారు. తిరిగి 24 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ఈ ప్రాజెక్టులను మళ్లీ ప్రాధాన్యతగా తీసుకున్నాం అన్నారు.

పాత అంచనాలు ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా లేకపోవడంతో డీపీఆర్ లను పూర్తిగా పునఃసమీక్షించి కొత్తగా రూపొందించాం అన్నారు. అమరావతిలో కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, ఉద్యోగుల నివాస సముదాయాలను ఒకే ప్రాంతంలో, ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రణాళిక రూపొందించామన్నారు.

కామన్ సెంట్రల్ సెక్రటేరియట్ ప్రాజెక్టు కోసం సుమారు రూ. 1,299.08 కోట్లు మంజూరయ్యాయి. ఈ కార్యాలయ సముదాయం దాదాపు 23.25 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబడనుంది. ప్రాజెక్టు పూర్తయిన తర్వాత ఒకే ప్రాంగణంలో కేంద్ర ప్రభుత్వ వివిధ శాఖల కార్యాలయాలు అందుబాటు లోకి రానున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల నివాస సముదాయాల నిర్మాణానికి రూ. 1,234.91 కోట్లు ఆమోదం లభించింది.

ఈ నివాస సముదాయాలు 31.30 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో, 11 టవర్లతో నిర్మించబడనున్నాయన్నారు. ఆధునిక కమ్యూనిటీ హాల్స్, గ్రీన్ ఎనర్జీ సదుపాయాలు, శక్తి పొదుపు ప్రమాణాలతో ఈ నిర్మాణాలు రూపుదిద్దుకోనున్నాయి. ఉద్యోగుల అవసరాలకు అనుగుణంగా వివిధ రకాల నివాస యూనిట్లు అందుబాటులో ఉంటాయి. ఈ రెండు ప్రాజెక్టుల మొత్తం విలువ సుమారు రూ. 2,534 కోట్లు. ఈ ప్రాజెక్టుల ఆమోదం కోసం గత రెండేళ్లుగా నిరంతర ఫాలో అప్ నిర్వహించాం. కేంద్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ తో పలుమార్లు సమావేశమై ప్రాజెక్టు పురోగతి పై చర్చించాం అని తెలిపారు.

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సహకారంతో అవసర మైన ఆర్థిక అనుమతులు పొందగలిగామన్నారు.

ప్రాజెక్ట్ ఇంప్లిమెంటేషన్ బోర్డులో వచ్చిన పలు సాంకేతిక ప్రశ్నలకు సమాధానాలు సమర్పించి అనుమతుల ప్రక్రియను పూర్తి చేశాం. అనంతరం ప్రధానమంత్రి కార్యాలయం, కేంద్ర కేబినెట్ స్థాయి లోనూ అన్ని ప్రక్రియలు పూర్తి చేసి ఆమోదం సాధించాం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యక్తిగతంగా ఈ ప్రాజెక్టును ఫాలో అప్ చేశారన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఈ ప్రాజెక్టు సాధనలో సహకారం అందించారు అని పెమ్మసాని తెలిపారు. సీఆర్డీఏ అధికారులు, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయడం వల్లే ఈ ఆమోదం సాధ్యమైందని, నిర్మాణ బాధ్యతలను కేంద్ర ప్రజా నిర్మాణ శాఖ (సిపిడబ్ల్యుడి) చేపట్టనుంది. త్వరలో టెండర్ ప్రక్రియ ప్రారంభించి నిర్మాణ పనులను వేగవంతం చేయనున్నాం. ఈ పరిణామం అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా అభివృద్ధి చేసే దిశగా ఇది ఒక కీలక ముందడుగు అవుతుంది. అమరావతి కోసం మేము ప్రాధాన్యతగా తీసుకున్న మూడు ప్రధాన అంశాలు - అమరావతి బిల్లు, కామన్ సెంట్రల్ సెక్రటేరియట్, అవుటర్ రింగ్ రోడ్. అవుటర్ రింగ్ రోడ్ కు సంబంధించిన సమస్యల పరిష్కారంలో కూడా గణనీయమైన పురోగతి సాధించామన్నారు. విభజిత ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం కేంద్రం వద్ద లభించే ప్రతి అవకాశాన్ని వినియోగించుకునేందుకు కృషి చేస్తున్నాం. అమరావతి పై కేంద్ర ప్రభుత్వం చూపుతున్న విశ్వాసానికి, రాష్ట్ర అభివృద్ధి పై ఉన్న నిబద్ధతకు ఈ ఆమోదం నిదర్శనం. ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని పెమ్మసాని అన్నారు. అంతే కాకుండా రాష్ట్ర అభివృద్ధికి సహకరించిన కేంద్ర గృహనిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ కి, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. కూటమి ప్రభుత్వ సమిష్టి కృషి, సమన్వయం ఫలితంగానే అమరావతికి ఈ కీలక ప్రాజెక్టులు సాకారమయ్యాయి అని పెమ్మసాని తెలిపారు.

# ప్రధాని మోదీ రికార్డు దేశ ప్రజల విశ్వాసానికి నిదర్శనం సి.ఎం రమేష్



**అనకాపల్లి, పెన్ సత్తా, జూన్ 10:** 12 ఏళ్ల మోదీ నాయకత్వంలో అన్ని రంగాల్లో భారత్ ప్రగతి సాధించింది అని అనకాపల్లి ఎంపీ డాక్టర్ సి.ఎం రమేష్ అన్నారు. దేశ చరిత్రలో అత్యధిక కాలం పనిచేసిన ఎన్నికైన ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ రికార్డు నెలకొల్పడం భారత ప్రజాస్వామ్యానికి గర్వకారణమని రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సీఎం రమేష్ పేర్కొన్నారు. 2014 లో ప్రజలు మోదీ పై ఉంచిన విశ్వాసాన్ని ఆయన సమర్థ పాలన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా నిలబెట్టుకున్నారని తెలిపారు. గత 12 ఏళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడంతో పాటు డిజిటల్ రంగం, మౌలిక వసతులు, అంతరిక్ష పరిశోధనలు, సంక్షేమ పథకాల అమలులో భారత్ విశేష పురోగతి సాధించిందన్నారు. జన్ ధన్ ఖాతాలు, ఉజ్వల పథకం, ప్రత్యక్ష నగదు బదిలీ, రైతు సంక్షేమ కార్యక్రమాలు, యూపీఐ వంటి సంస్కరణలు కోట్లాది మంది జీవితాల్లో మార్పు తీసుకొచ్చాయని పేర్కొన్నారు. ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్ నిర్మూలన, మహిళలకు 33 శాతం రిజర్వేషన్ వంటి చారిత్రాత్మక నిర్ణయాలు మోదీ నాయకత్వానికి నిదర్శనమని అన్నారు. వికసిత్ భారత్ లక్ష్యంతో దేశాన్ని ముందుకు నడిపిస్తున్న ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ వేదిక పై మరింత బలంగా నిలుస్తోందని, ఆయన నెలకొల్పిన ఈ రికార్డు దేశ ప్రజల విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తుందని ఎంపీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# యువత మత్తు వీడాలి... బంగారు భవిష్యత్తు వైపు అడుగులు వేయాలి







- జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్.
- సమన్వయంతో పనిచేసి జిల్లాను డ్రగ్స్, గంజాయి రహిత జిల్లాగా మార్చాలి.
- కఠిన చర్యలతో గంజాయి, డ్రగ్స్ నియంత్రణ..... జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా.

**అనకాపల్లి, పెన్ సత్తా, జూన్ 10:** డ్రగ్స్, గంజాయి లాంటి మాదక ద్రవ్యాల వినియోగానికి, చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలని, బంగారు భవిష్యత్తు వైపు అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ పిలుపు నిచ్చారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాల పై అవగాహన కల్పించి ప్రజలను వాటికి దూరంగా ఉంచాలనే లక్ష్యంతో అధికారులు కృషి చేయాలని అన్నారు. మాదకద్రవ్యాలు, గంజాయి నియంత్రణ చర్యలు, నార్కో కో- ఆర్డినేషన్ సెంటర్ (ఎన్ సి ఓ ఆర్ డి ) అవగాహన కార్యక్రమాలకు సంబంధించి జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ హాల్ నుండి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి సమస్యను అరికట్టడంలో అన్ని శాఖలు సమన్వయంతో కలిసి పనిచేసి అనకాపల్లి జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గంజాయి మహమ్మారి చాలా సమస్యలకు మూలకారణంగా నిలుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాల దుష్ప్రభావాల భారి నుంచి బయట పడేందుకు డి. అడిక్షన్ సెంటర్ సేవలను ఉపయోగించు కోవాలని సూచించారు. గంజాయి లాంటి మహమ్మారిని తరిమికొట్టేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. గంజాయి సరఫరా, రవాణా పై ప్రత్యేక దృష్టి సారించి అరికట్టాలని పేర్కొన్నారు. కమిటీలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి గంజాయి రవాణాను పూర్తిగా అరికట్టాలని సూచించారు. రైల్వే స్టేషన్, రైళ్లలో, బస్టాండ్లలో బస్సులలో నిరంతరం గస్తీ నిర్వహించాలని పోలీస్, ఎక్సయిజ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ జిల్లాలో గంజాయి రవాణా నిరోధానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి, పోలీస్, ఎక్సైజ్ శాఖలు సమన్వయంతో తనిఖీలు చేపట్టి రోజువారీగా కేసులు నమోదు చేస్తున్నాయని తెలిపారు. రైల్వేస్టేషన్, రైళ్ల పై ప్రత్యేక నిఘా ఉంచి అనుమానితులను తనిఖీ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా డైరెక్ట ఆఫ్ రెవెన్యూ, ఎక్సైజ్, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో, ఇంటెలిజెన్స్, ఎక్సైజ్ డిపార్ట్మెంట్, ఈగల్ డిపార్ట్మెంట్, విద్యా, వైద్య, రవాణా శాఖల ఉన్నతాధికారులు మరియు ఇతర జిల్లా స్థాయి పోలీస్ అధికారులు పాల్గొన్నారు

# నార్త్ ఈస్ట్ రైల్వే ప్రాజెక్టుల అధ్యయన యాత్రలో పాల్గొన్న సి.ఎం. రమేష్

- పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులతో కలిసి విస్తృత స్థాయి సమీక్షలు.
- ఈశాన్య భారత రైల్వే కనెక్టివిటీ, మౌలిక వసతుల అభివృద్ధి పనుల పరిశీలన.



**ఇంటర్నెట్ డెస్క్:** రైల్వే స్టాండింగ్ కమిటీ అధ్యయన యాత్రలో భాగంగా నేడు ఉత్తరాఖండ్ రాష్ట్రం లోని రిషికేష్‌లో కొనసాగుతున్న రైల్వే అభివృద్ధి పనులు మౌలిక వసతుల ప్రాజెక్టులను రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, అనకాపల్లి ఎంపీ డాక్టర్ సి.ఎం. రమేష్ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కీలక రైల్వే ప్రాజెక్టుల పురోగతి, ప్రయాణికుల సౌకర్యాల మెరుగుదల, కనెక్టివిటీ విస్తరణకు చేపడుతున్న కార్యక్రమాల పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. అధ్యయన యాత్రలో భాగంగా నార్త్ ఈస్ట్ ఫ్రంటియర్ రైల్వే అధికారులు, రైల్వే ప్రభుత్వ రంగ సంస్థల ప్రతినిధులతో సమావేశమై ఈశాన్య భారతంలో రైల్వే మౌలిక వసతుల అభివృద్ధి, కనెక్టివిటీ విస్తరణ, కొనసాగుతున్న ప్రాజెక్టుల పై చర్చించారు. ఈశాన్య రాష్ట్రాల్లో రైల్వే నెట్‌వర్క్ బలోపేతం ప్రాంతీయ, ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. దేశంలో ఆధునిక రైల్వే వ్యవస్థ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, రైల్వే శాఖ ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంస్కారహీనుడు మాజీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి.

తన ఉనికి కోసం నోటికి వచ్చినట్లు మాట్లాడి వెళుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేసిన మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి.

**పుట్టపర్తి, పెన్ సత్తా, జూన్ 10:** రాజకీయాలలో బ్యాలెన్స్ చాలా ముఖ్యమని ఆ బాలన్స్ కోల్పోయి నోటికి వచ్చినట్లు మాట్లాడిన వారు రాజకీయంగా ఎదిగిన దాఖలాలు లేవని, సంస్కారం లేదు కాబట్టే మాజీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి తన స్థాయిని మరిచి అందరి పై నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని మాజీ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పుట్టపర్తి టిడిపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పల్లె రఘునాథ్ రెడ్డి ని పుట్టపర్తిని వేరు చేయడం ఎవరి తరం కాదన్నారు. 193 చెరువులకు నీరు ఇస్తానని చెప్పి ఐదేళ్లు అధికారంలో ఉండి ఏం అభివృద్ధి చేశావంటూ ప్రశ్నించారు. స్థాయిని మరిచి కోట్లాదిమంది అభిమానులు ఉన్న పవన్ కళ్యాణ్ ను దుర్భాసలాడడం సిగ్గుచేటు అన్నారు. రెండు నెలలకు ఒకసారి పుట్టపర్తికి వచ్చే శ్రీధర్ రెడ్డి ఎక్కడ తన ఉనికి లేకుండా పోతుందో అనే భయంతో నోటికి వచ్చినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేష్, పవన్ కళ్యాణ్ పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని మండి పడ్డారు. అభివృద్ధి చేస్తే ఎవరినైనా తాను అభినందిస్తానని, ఐదేళ్ల కాలంలో నువ్వు చేసిన గొప్పలు ఏంటో చెప్పాలన్నారు. ప్రజల గుండెల్లో నిలవాలన్నదే మా తాపత్రయం అని మీలా శంకుస్థాపన బోర్డుల లో ఉండాలనుకోమన్నారు. అవినీతి అన్యాయాలు దోపిడీ దుర్మార్గాలకు వైసిపి కేరాఫ్ అడ్రస్ అయితే సుపరిపాలన ప్రజా సంక్షేమం అభివృద్ధికి టిడిపి కేరాఫ్ అడ్రస్ అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 4,000 పింఛన్ అందించడమే కాకుండా దశలవారీగా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్నారని పేర్కొన్నారు. 50 వేల కోట్ల మెజారిటీతో గెలవకపోతే ఎమ్మెల్యేగా పోటీ చేయనని బీరాలు పలికిన శ్రీధర్ రెడ్డి ఓటమి తర్వాత ఏ ముఖం పెట్టుకొని తిరుగుతున్నాడు చెప్పాలని సూచించారు. నియోజకవర్గ అభివృద్ధి మా లక్ష్యం అని స్పష్టం చేశారు. వివాదాలు పరిష్కరించేందుకే కృషి చేస్తాను తప్ప తప్పుడు కేసులు పెట్టించి అలవాటు తనకు లేదన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని సంస్కారహీనంగా మాట్లాడడం మానుకోవాలని హితవు పలికారు.

# ఘనంగా నందమూరి బాలకృష్ణ 66 వ జన్మదిన వేడుకలు.

- 66 మంది చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు పంపిణీ చేసిన మంత్రి సవిత.







**పెనుకొండ, పెన్ సత్తా, జూన్ 10:** ప్రముఖ సినీనటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ 66 వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని పెనుకొండ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ ఆధ్వర్యంలో 66 వ జన్మదినాన్ని గుర్తు చేస్తూ 66 మంది చిరు వ్యాపారస్తులకు తోపుడు బండ్లను పంపిణీ చేశారు. స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో ఈ సహాయాన్ని అందజేసినట్లు మంత్రి సవిత తెలిపారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి కేక్ కట్ చేసి బాలకృష్ణ జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాలకృష్ణ ప్రజాసేవా కార్యక్రమాలు, హిందూపురం నియోజకవర్గ అభివృద్ధికి అందిస్తున్న సేవలను నాయకులు కొనియాడారు. మంత్రి సవిత మాట్లాడుతూ, బాలకృష్ణ సేవా దృక్పథానికి గుర్తుగా నిరుపేదలకు తోపుడు బండ్ల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు పేద కుటుంబాలకు ఉపాధి అవకాశాలను కల్పించి వారి జీవనోపాధికి తోడ్పడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమంలో ప్రజల సమస్యలు విన్న మంత్రి సవిత.




**పెనుకొండ, పెన్ సత్తా, జూన్ 10**: డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమంలో బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెనుకొండ నియోజకవర్గం లోని వివిధ ప్రాంతాల ప్రజలు నేరుగా ఫోన్ ద్వారా మంత్రితో మాట్లాడి తమ సమస్యలను వివరించారు. ప్రజల నుంచి ప్రధానంగా డ్రైనేజీ, రహదారులు, తాగునీరు, విద్యార్థులకు సంబంధించిన సమస్యల పై ఫిర్యాదులు వచ్చాయి. ప్రతి సమస్యను మంత్రి సవిత శ్రద్ధగా విని, సంబంధిత అధికారులతో సమన్వయం చేసి త్వరితగతిన పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి అవసర మైన ప్రతి చర్యను తీసుకుంటామని, ప్రజలతో నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రజలు మంత్రి సవితకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పెనుకొండ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, రహదారులు, మౌలిక సదుపాయాలు, సంక్షేమ కార్యక్రమాల అమలుతో ప్రజల్లో నూతన విశ్వాసం ఏర్పడిందని ఆనందం వ్యక్తం చేశారు. ఇదే విధంగా ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని మంత్రిని కోరారు. ప్రజల అభిప్రాయాలు, సమస్యలను నేరుగా తెలుసుకునే వేదికగా ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు

## జగ్గయ్యమ్మ జ్ఞాపకార్థం ఎన్ఆర్ఈజీఎస్ మహిళలకు తువ్వాళ్లు పంపిణీ





**మునగపాక, పెన్ సత్తా, జూన్ 10:** మండలం లోని నాగులపల్లి గ్రామంలో దొడ్డి జగ్గయ్యమ్మ జ్ఞాపకార్థం ఆమె కుమారుడు దొడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎన్ఆర్ఈజీఎస్ మహిళలకు తువ్వాళ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలమరశెట్టి నాగు, గోసాల గోవింద్, బీమరిశెట్టి భాస్కర రావు, పొలమరశెట్టి నూకాలయ్య, మొల్లేటి ఆదినారాయణ, సరగడం సత్యనారాయణ, మల్ల అప్పల నాయుడు, కోరుబిల్లి రాము, పెంటకోట శివ, కొణతాల రమేష్, రాపేటి శ్రీను, దొడ్డి శ్రీను, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ను ప్రతి ఒక్కరూ సీరియస్ గా తీసుకోండి.

- ముదిగుబ్బ మండల నాయకులకు పరిటాల శ్రీరామ్ సూచన.
- 23మందికి రూ.15.95 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ.
- పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం.
- ఘనంగా ఎమ్మెల్యే నందమూరి జన్మదిన వేడుకలు.







**ధర్మవరం, పెన్ సత్తా, జూన్ 10:** మరో నాలుగు రోజుల్లో ఎస్ఐఆర్ ప్రక్రియ మొదలు కానుందని, దీనిని ప్రతి ఒక్కరూ సీరియస్ గా తీసుకోవాలని ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ పార్టీ నాయకులకు సూచించారు. ధర్మవరం లోని పార్టీ కార్యాలయంలో ఎస్ఐఆర్ పై ముదిగుబ్బ మండల నాయకులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్ ఛార్జిలు, మండల నాయకులు, బీఎల్ఏలు పాల్గొన్నారు. ఎస్ఐఆర్ పై తీసుకోవాల్సిన జాగ్రత్తల మీద శ్రీరామ్ దిశా నిర్దేశ్యం చేశారు. ప్రతీ 20-25 ఏళ్లకోసారి కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్ఐఆర్) చేపడుతుందని, ప్రస్తుతం మన రాష్ట్రంలో ఇది ప్రారంభమవుతుందన్నారు. ఈ నెల 15 వ తేది నుంచి ఈ కార్యక్రమాన్ని చేపట్టబోతోందని కావున క్షేత్ర స్థాయిలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. జులై 14 వ తేదీ లోగా రెండు సార్లు ఓట్ల మ్యాపింగ్ చేస్తారని ఆ సమయంలో ప్రతి ఒక్కరూ క్షేత్ర స్థాయిలో జాగ్రత్తగా ఉండాలన్నారు. బీఎల్ఏలు హౌస్ మ్యాపింగ్ తప్పనిసరిగా చేయాలన్నారు. అవసరమైతే రెండవ సారి కూడా మ్యాపింగ్ చేయాలన్నారు. ఓట్ల చేరికల పై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఏ ఎన్నికల కైనా ఓటర్ల జాబితా అనేది చాలా కీలకమని అన్నారు. ప్రతి ఓటు మనకు కీలకమని, దీని పట్ల నిర్లక్ష్యంగా ఉంటే మనకు సంబంధించిన ఓట్లు పోయే ప్రమాదం ఉందన్నారు. గడిచిన ఎన్నికల్లో పని చేసిన విధంగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని చోట్లా విజయం సాధించే విధంగా పని చేయాలని పార్టీ నాయకలకు శ్రీరామ్ సూచించారు. అనంతరం 23 మందికి రూ.15.95 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ.

పేదల ఆరోగ్యం విషయంలో గతంలో ఎప్పుడూ లేని విధంగా సాయం అందుతోందని ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం పార్టీ కార్యాలయంలో ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ధర్మవరం, ముదిగుబ్బ మండలాలతో పాటు ధర్మవరం పట్టణానికి చెందిన 23 మందికి రూ.15.95లక్షల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న వారు శ్రీరామ్ తో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో గతంలో ఎప్పుడూ లేని విధంగా రెండేళ్లలోనే 404 మందికి రూ.2.64 కోట్ల రూపాయలు సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందించినట్టు చెప్పారు. ఎన్టీఆర్ వైద్య సేవలను విస్తృతం చేయడంతో పాటు అత్యవసర సమయాల్లో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారిని సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నట్టు తెలిపారు. ఇంత పెద్ద ఎత్తున సాయం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రజల తరుపున శ్రీరామ్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా దర్బార్, బాలయ్య జన్మదిన వేడుకలు. ధర్మవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పరిటాల శ్రీరామ్ ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారు శ్రీరామ్ కు సమస్యలు చెప్పుకున్నారు. ప్రతి ఒక్కరితో ఓపిగ్గా మాట్లాడుతూ వారి నుంచి అర్జీలు స్వీకరించారు. ఇందులో ప్రధానంగా ఇళ్లు, రేషన్ కార్డులు, పింఛన్లు, రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ వంటి సమస్యలు ఉన్నాయి. త్వరలోనే కొత్త పింఛన్లు అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని శ్రీరామ్ అన్నారు. ప్రజా సమస్యల పట్ల ప్రభుత్వం బాధ్యతాయుతంగా పని చేస్తుందని స్పష్టం చేశారు. మరోవైపు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలక్రిష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ వేడుకల్లో ధర్మవరం నియోజకవర్గానికి చెందిన పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. శ్రీరామ్ కేక్ కట్ చేసి నాయకులకు అందజేశారు. తండ్రి ఎన్టీఆర్ చూపిన మార్గంలో సినిమాల్లోనే కాకుండా రాజకీయాల్లో కూడా బాలక్రిష్ణ తనదైన ముద్ర వేసుకున్నారని శ్రీరామ్ అన్నారు. హిందూపురంలో వరుసగా 3సార్లు గెలిచి తనకు ఎదురులేదని నిరూపించుకున్నారన్నారు. అంతే కాకుండా సేవా కార్యక్రమాల్లో కూడా బాలక్రిష్ణ ముందున్నారన్నారు. బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ద్వారా ఎంతో మంది ప్రాణాలు కాపాడారన్నారు. నటుడు, రాజకీయ నాయకుడిగానే కాకుండా సేవా కార్యక్రమాలతో కూడా ప్రజల గుండెల్లో ఒక ప్రత్యేకమైన స్థానం సంపాదించుకున్నారని శ్రీరామ్ అన్నారు.

# 58 మంది అక్రిడిటేషన్ల జారీకి కమిటీ ఆమోదం.




జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధ్యక్షతన రెండవ విడత సమావేశం.

**అనకాపల్లి, పెన్ సత్తా, జూన్ 10** : జిల్లా లోని అక్రిడేషన్ కమిటీ మెంబర్లు, ఎలక్ట్రానిక్ మీడియా, పత్రికా రంగంలో వివిధ హోదాల్లో పని చేస్తున్న అర్హులైన జర్నలిస్టులు 58 మందికి రెండవ విడతలో అక్రిడిటేషన్లు మంజూరు చేస్తూ జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ఆమోదం తెలిపింది. కమిటీ ఛైర్మన్, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధ్యక్షతన కలెక్టరేట్ లో బుధవారం ఉదయం కమిటీ సమావేశం జరిగింది. జిల్లా రెవెన్యూ అధికారి వై సత్యనారాయణ రావు, కన్వీనర్ ఛ జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎస్వీ రమణ లతో పాటు కమిటీ సభ్యులైన మీడియా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ముందుగా జీవో.ఎం.ఎస్. నెం. 84, అందులో పేర్కొన్న నిబంధనలు, జర్నలిస్టుల అర్హతలు తదితర అంశాల పై సుదీర్ఘంగా జిల్లా రెవెన్యూ అధికారి సమక్షంలో మీడియా ప్రతినిధులు, అధికారులు చర్చించారు. కన్వీనర్ ఛ జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎస్వీ రమణ అజెండా అంశాలను కమిటీకి వివరించారు. దరఖాస్తుల పరిశీలన, ఆమోద ప్రక్రియ, ఇతర అంశాలను తెలిపారు. రెండవ విడతలో భాగంగా ప్రింట్ ఛ ఎలక్ట్రానిక్ మీడియా నుంచి జూన్ 9 వ తేదీ వరకు 117 పూర్తిస్థాయిలో నింపిన దరఖాస్తులు ఆన్లైన్ ద్వారా అందాయని చెప్పారు. బుధవారం జరిగిన సమావేశంలో 117 ప్రతిపాదించగా, 58 కి కమిటీ ఆమోదం లభించింది. వివిధ కారణాల వల్ల 59 దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయి.

# నక్కపల్లి పోలీస్ అధికారులకు అభినందనల వెల్లువ


హుండీల చోరీ కేసు చేదించిన నక్కపల్లి పోలీసులకు వై సి పి నాయకుల ఘన సత్కారం

**నక్కపల్లి, పెన్ సత్తా, జూన్ 10:** ఉత్తరాంధ్రాలో మరో తిరుపతిగా పేరుగాంచిన ఉపమాక శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం లో హుండీ చోరి కేసును తక్కువ సమయం లో చేదించిన నక్కపల్లి పోలీసులను వైయస్సార్సీపి నాయకులు బుధవారం ఘనంగా సత్కరించారు. వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు నక్కపల్లి పోలీసులను శాలువాతో ఘనంగా సన్మానించారు.చోరీ జరిగిన 5 రోజుల్లోనే కేసు ను చేదించి స్వామి వారి ఆభరణాలు, నగదు ను రికవరీ చేసిన నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి, సబ్ ఇన్స్పెక్టర్ సన్నిబాబు, అడిషనల్ సబ్ ఇన్స్పెక్టర్ సాహిబా అంజూమ్ లను సత్కరించి అభినందనలు తెలియజేసారు.ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ వెలగ ఈశ్వరరావు,మండలపార్టీ అధ్యక్షులు గొర్ల గోవిందరావు, సూరకాసుల గోవిందు, సాదిరెడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి అత్యున్నత రక్తదాత ప్రోత్సాహక పురస్కారం

**గవర్నర్ చేతుల మీదుగా పురస్కారం అందుకోనున్న ఎమ్మెల్యే**


THROUGH HUMANITY TO PEACE
Indian Red Cross Society
TELANGANA STATE BRANCH
(CONSTITUTED UNDER ACT XV OF 1920)
(Hqrs: LOK BHAVAN, Hyderabad)
3221748
retarytsrc@yahoo.com
ww.redcross.cgg.gov.in
Admn. Office:
# 3-6-212, Street No. 15
Himayathnagar,
Hyderabad - 500 029

D.O. Letter No. OS/1777/IRCS/TSB/2026/Date:08th June, 2026

Sir,

Sub: Indian Red Cross Society, Telangana State Branch – World Blood Donor Day 2026 Celebrations – Conferment of "Highest Blood Donor Motivator Award" – Confirmation of Selection and Invitation to Receive Award from Hon'ble Governor of Telangana – Reg.

Ref: Note orders of Honourable Governor of Telangana State and President, Indian Red Cross Society, Telangana State Branch.

*****

I am delighted to inform you that the nomination submitted in your favour by the Indian Red Cross Society, ...aparthy District Branch, for the prestigious "Highest Blood Donor Motivator Award – 2026" has been duly ...idered and approved by the Awards Committee of the Indian Red Cross Society, Telangana State Branch.

This recognition has been conferred in appreciation of your exemplary contribution towards the promotion ...oluntary blood donation and your outstanding efforts in motivating individuals and communities to donate ...d, thereby helping save countless precious lives. Your commitment to this noble humanitarian cause reflects ...rue spirit of the Red Cross Movement and serves as an inspiration to society at large.

I am pleased to invite you to attend the World Blood Donor Day – 2026 Celebrations, being organized by ...ndian Red Cross Society, Telangana State Branch, on Sunday, 14th June, 2026 at "Samskruti" Function Hall, ...Bhavan, Hyderabad.

On this auspicious occasion, the award will be presented to you by Hon'ble Governor of Telangana and ...ident, Indian Red Cross Society, Telangana State Branch in recognition of your distinguished service and ...rkable contribution to the cause of voluntary blood donation.

Your gracious presence at the function will greatly enrich the event and encourage thousands of voluntary ...d donors, motivators, and humanitarian workers who continue to serve society selflessly.

The detailed minute-to-minute programme and other logistical information will be communicated to you ...rately in due course.

I shall be grateful if you could kindly confirm your participation and make it convenient to attend the ...ion to receive this prestigious recognition.

Yours Sincerely
(Prof. A. Sriramulu)
GENERAL SECRETARY & C.E.O

...UDI MEGHA REDDY GARU
...'BLE MEMBER OF LEGISLATIVE ASSEMBLY
...APARTHY CONSTIUENCY
...APARTY



**వనపర్తి, పెన్ సత్తా, జూన్ 10: ప్రతినిధి:**వనపర్తి శాసనసభ్యులు శ్రీ తూడి మేఘారెడ్డి గారికి అత్యున్నత రక్తదాత ప్రోత్సాహక పురస్కారం లభించడం జిల్లాకు గర్వకారణంగా నిలిచింది. స్వచ్ఛంద రక్తదానంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, ముఖ్యంగా యువతను రక్తదానం వైపు ప్రోత్సహించడంలో ఆయన చేసిన విశేష కృషికి గుర్తింపుగా ఈ పురస్కారాన్ని ప్రదానం చేయనున్నారు.

ఎమ్మెల్యే మేఘారెడ్డి గారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో అత్యధిక యూనిట్ల రక్తం సేకరించబడింది. ఈ శిబిరం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ఉన్న అనేక మంది రోగులకు ప్రాణదానంగా నిలిచే రక్తాన్ని అందించగలిగారు.

రక్తదాన ఉద్యమాన్ని విజయవంతం చేయడంలో ఎమ్మెల్యే గారి నాయకత్వం, యువతలో సామాజిక బాధ్యతను పెంపొందించేందుకు చేసిన కృషి ప్రశంసనీయమని పలువురు అభినందిస్తున్నారు. ఈ నేపథ్యంలో గౌరవనీయ గవర్నర్ గారి చేతుల మీదుగా అత్యున్నత రక్తదాత ప్రోత్సాహక పురస్కారాన్ని అందుకోవాల్సిందిగా ఎమ్మెల్యే మేఘారెడ్డి గారికి అధికారిక ఆహ్వానం అందింది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ, మానవతా విలువలను చాటిచెప్పే ఈ గుర్తింపు తనకు మరింత బాధ్యతను పెంచిందన్నారు. భవిష్యత్తులో కూడా రక్తదాన ఉద్యమాన్ని మరింత విస్తృతంగా కొనసాగిస్తూ ప్రాణాలను కాపాడే సేవా కార్యక్రమాలకు కట్టుబడి ఉంటామని తెలిపారు.

అలాగే రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన యువత, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజాపాలన గ్రామ సభ నిర్వహించిన, సర్పంచ్ మద్దెల వనజ స్వామి,



**చేగుంట పెన్ సత్తా, జూన్ 10:**
దౌల్తాబాద్ మండలం గొడుగుపల్లి గ్రామం లో బుధవారం నాడు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన, 99రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో బాగంగా ప్రత్యేక గ్రామసభ సర్పంచ్ మద్దెల వనజ స్వామి, అధ్యక్షతన నిర్వహించడం జరిగింది, ఈ సమావేశంలో సర్పంచ్ వనజ మాట్లాడుతూ వర్ష కాలం సందర్భంగా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి, సీజనల్ వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది, అలాగే రైతులు వర్ష కాలంలో సన్న వడ్లు పండించాలని బోనస్ కింటాల్. కు 500 ఇవ్వనుంది, రెండు మూడు ఎకరాలు ఉన్నవారు ఎకరం సన్న రకం పండించాలని వారు కోరారు,ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మల్లేశం, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి, ఉపసర్పంచ్ దుర్గని దీపిక, మధుసూదన్, వార్డు సభ్యులు కర్రె మహేశ్, మద్దెల భాగ్యలక్ష్మి, మల్లేశ్ దుర్గని నర్సింలు సత్త లింగ. అంగన్వాడి టీచర్ గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు,

## నూతన ఎస్సైని సన్మానించిన తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు.



**చింతకాని పెన్ సత్తా, జూన్ 10: ప్రతినిధి** చింతకాని పోలీస్ స్టేషన్లో నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన జి. నరేష్ ను తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి ఎస్సైను శాలవా తో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, ఉప సర్పంచ్ గోగుల నాగమణి భర్త నరసింహారావు రేషన్ డీలర్ బండి యాకోబు పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల సమగ్రాభివృద్ధే లక్ష్యం.

### జిల్లా కలెక్టర్ అంకిత్.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా, జూన్ 10:** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా బుధవారం అన్నపురెడ్డిపల్లి మండలం అన్నపురెడ్డిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ లక్ష్మి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభకు జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి అధికారులు మండలంలో వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల పురోగతిని గ్రామసభకు వివరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, మూడు దశాబ్దాల క్రితం గ్రామాల్లో సరైన రహదారులు, మరుగుదొడ్లు, మౌలిక వసతులు లేకపోయినా నేడు ప్రతి గ్రామంలో రహదారులు, తాగునీటి సదుపాయాలు, ప్రతి ఇంటికి మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయని అన్నారు. గ్రామీణాభివృద్ధి నిరంతర ప్రక్రియ అని, ప్రజల భాగస్వామ్యంతో మరింత వేగంగా అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు . ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జూన్ 6 నుండి ప్రారంభమైన కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు.

ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో రైతులు పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. పంట మార్పిడి విధానాలను పాటిస్తూ వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సూచనల మేరకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను వినియోగించాలని కోరారు. గత సీజన్‌లో రైతులకు ఇబ్బందులు కలిగించిన పీఆర్-126 వరి రకాన్ని సాగు చేయకుండా ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని, పంటల వైవిధ్యీకరణ ద్వారా అధిక దిగుబడులు, ఆదాయం సాధించవచ్చని తెలిపారు.

వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామపంచాయతీలు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. డ్రైనేజీల శుభ్రపరిచే పనులు, ఆయిల్ బాల్స్ వినియోగం, నిల్వ నీరు తొలగింపు వంటి చర్యలు చేపట్టి డెంగ్యూ, మలేరియా వంటి అంటువ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.

అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా గృహాలు మంజూరు చేయడం జరుగుతుందని, అర్హత కలిగిన వారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేసి అర్హులైన ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా చర్యలు చేపట్టాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరంలో ప్రతిష్టాత్మకంగా ప్రీ-ప్రైమరీ విద్యను ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశపెట్టిందని, అన్నపురెడ్డిపల్లి మండలానికి మూడు ప్రీ-ప్రైమరీ పాఠశాలలు మంజూరయ్యాయని తెలిపారు. పారదర్శకమైన ఓటరు జాబితా తయారీ కోసం కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రత్యేక ఓటరు సవరణ (ఎస్.ఐ.ఆర్) కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఇంటింటికి వచ్చే బూత్ స్థాయి అధికారులకు (బీఎల్‌ఓలు) సరైన వివరాలు అందించి ఓటరు జాబితా సవరణ ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామ సభకు వచ్చిన ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని తక్షణ పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో తాసిల్దార్ స్వర్ణ, ఎంపిడిఓ మహాలక్ష్మి, ఎంపీఓ షబానా, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ అనూష ఇతర మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి



సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య

**గరిడేపల్లి పెన్ సత్తా, జూన్ 10:**మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి అని గరిడేపల్లి గ్రామ సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య అన్నారు ఈరోజు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బత్తిని శ్రీకాంత్ గౌడ్ మరియు మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్ తో కలిసి మొక్కలు నాటారు పర్యావరణ పరిరక్షణలో భాగంగా పచ్చదనం పెంపొందించడం ద్వారా స్వచ్ఛమైన వాతావరణం ఏర్పడుతుందని ప్రతి ఒక్కరు కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని సూచించారు భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు చెట్ల పెంపకం ఎంతో అవసరమని వారు పేర్కొన్నారు నేడు నాటే మొక్క రేపటి జీవనాధారం పచ్చదనం కోసం ప్రతి ఒక్కరూ కలిసి ముందుకు సాగాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక ఏఎస్ఐ జగన్మోహన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది గరిడేపల్లి ఉపసర్పంచ్ మాతంగి సంజీవ్ నాయకులు మేకపోతుల అఖిల్ ఆశా వర్కర్ కవిత గ్రామపంచాయతీ కార్యదర్శి గుగులోతు నాగేశ్వరరావు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్ గౌడ్ , గరిడేపల్లి ఎస్ఐ బి. శ్రీకాంత్ గౌడ్, సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పచ్చదనం పెంపొందించడం ద్వారా స్వచ్ఛమైన వాతావరణం ఏర్పడుతుందని, ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని సూచించారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు చెట్ల పెంపకం ఎంతో అవసరమని పేర్కొన్నారు.

"నేడు నాటిన మొక్కే రేపటి జీవనాధారం... పచ్చదనం కోసం అందరం కలిసి ముందుకు సాగుదాం.

## మొక్కలు నాటడం ద్వారా రాబోయే తరాలకు మెరుగైన భవిష్యత్తు లభిస్తుంది...



**అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) భీమ్యా నాయక్**

**పెబ్బేరు పెన్ సత్తా, జూన్ 10:** మొక్కలు నాటడం ద్వారా వర్షాలు సమృద్ధిగా కురిసి, తద్వారా పర్యావరణ సమతుల్యత చేకూరి రాబోయే తరాలకు మెరుగైన భవిష్యత్తు లభిస్తుందని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు భీమ్యా నాయక్ అన్నారు.ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం పెబ్బేరు మండలం రంగాపూర్ గ్రామపంచాయతీలో ప్రత్యేక గ్రామసభ, పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో వార్డు సభ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) హాజరై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా మండల స్థాయి అధికారులు రోడ్డు భద్రత, బాల్యవివాహాల నిర్మూలన, వర్షాకాలం నేపథ్యంలో ఇంకుడు గుంతల ఏర్పాటు, పంట మార్పిడి, ఎరువుల వాడకం, పరిసరాల పరిశుభ్రత, వన మహోత్సవం, జల సంరక్షణ, పాఠశాలల్లో సౌకర్యాలు సహా తదితరాంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడం ద్వారా వర్షాలు సమృద్ధిగా కురిసి, తద్వారా పర్యావరణ సమతుల్యత చేకూరి రాబోయే తరాలకు మెరుగైన భవిష్యత్తు లభిస్తుందని అన్నారు. ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా గ్రామంలో భూగర్భ జలాలు పెరిగి మంచినీటి సదుపాయాలు కలుగుతాయి అన్నారు. అదేవిధంగా గ్రామంలో గత ఐదేళ్ల వ్యవధిలో 18 ఏళ్ల నుండి 59 ఏళ్లలోపు వ్యక్తులు ఎవరైనా మరణిస్తే జాతీయ కుటుంబ ప్రయోజన పథకం ద్వారా దరఖాస్తు చేసుకొని రూ. 20 వేల లబ్ధి పొందవచ్చని తెలిపారు. ప్రభుత్వం అర్హులైన ఓటర్లందరినీ జాబితాలో చేర్చేందుకు ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ కార్యక్రమం నిర్వహిస్తుందని ఇందులో ప్రతి ఒక్కరూ పాల్గొని అధికారులకు సహకరించాలని సూచించారు. ప్రస్తుతం జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలు ఉన్నాయని కాబట్టి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి చదివించాలని సూచించారు.ఈ గ్రామసభకు జిల్లా పంచాయతీ అధికారి, ఎంపీడీఓ,జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి, పెబ్బేరు వార్డు సభలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్,జిల్లా ఉద్యానవన శాఖ అధికారి,మండల వ్యవసాయ శాఖ అధికారి,ఎంపీఓ,ఎస్ఐ, పంచాయతీ కార్యదర్శి,ప్రజాప్రతినిధులు మరియు ఇతర శాఖల అధికారులు హాజరయ్యారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నేతివాన్పల్లి గ్రామసభలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు...



**పెన్ సత్తా, జూన్ 10: ప్రతినిధి** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం నీతివానిపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు పాల్గొన్నారు ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జరిగిన ఈ సమావేశంలో గ్రామ ప్రజల సమస్యలు అభివృద్ధి కార్యక్రమాలు పురోగతిపై సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు తీరును పరిశీలించి, సంబంధిత అధికారులకు అవసరమైన సృజనాలు. అలాగే గ్రామస్తుల నుంచి వినతి పత్రాలను ఫిర్యాదులు స్వీకరించి, వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు ఆదేశించారు.


గ్రామ అభివృద్ధి ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారుల సమావేశం తో పనిచేసే ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువు చేయాలని అదనపు కలెక్టర్ గ్రామపంచాయతీ సెక్రటరీ గ్రామపంచాయతీ సర్పంచ్ పద్మా వెంకటేష్ నాయక్ అంగన్వాడి టీచర్లకు సంబంధిత అధికారులకు సూచించారు.

ఇట్టి విషయాన్ని గ్రామ ప్రజలు అదనపు కలెక్టర్ కు మా గ్రామానికి రవణ సౌకర్యాలు సరిగ్గా లేక విద్యకు వైద్యకు రైతులకు చాలా ఇబ్బందిగా ఉన్నందుకు జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ్ రావుకు గ్రామ ప్రజలు యువకులు సూచించారు.

# కృత్రిమ మాయలో మనిషి

'కృత్రిమ మేధ'గా మనం చెప్పుకునే 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్' (ఏఐ) 'కపటి' అనే అర్థంలో నిజంగానే కృత్రిమంగా మారి ప్రపంచాన్ని భయపెడుతోంది. తెలుగులో 'నకిలీ తెలివి' లాంటి మాటల్ని వెతుక్కునే లోపలే అది నకిలీ విన్యాసాలలో చిత్రవిచిత్రమైన లోతులు చూస్తోంది. ఒక చేత్తో సానుకూలపు పూల బాణాలనూ, ఇంకోచేత్తో ప్రతికూలపు వాడిబాణాలనూ ప్రయోగిస్తూ జనాన్ని ఏకకాలంలో మోహపారవశ్యంలోనూ, భయవిభ్రమాల్లోనూ ముంచెత్తుతోంది. అనుకూల ఫలితాలపై ఆశపడుతూనే, ప్రతికూల ప్రభావాలనుంచి తప్పించుకునే మార్గాల వేటలో ప్రపంచం తలమునకలవుతోంది. భారత్, చైనా, రష్యా సహా పది దేశాలు సభ్యులుగా ఉన్న 'బ్రిక్స్' కూటమి కృత్రిమ మేధో వినియోగంలో, అభివృద్ధిలో, దానితో ముడిపడిన నైతిక సమస్యల నివారణలో, మేధో హక్కులూ, డేటా పరిరక్షణలో కలసి పనిచేసే దిశగా అడుగులు వేస్తోంది. తాజాగా, సాంస్కృతిక రంగంలో కృత్రిమ మేధో దుర్వినియోగాన్ని అరికట్టే లక్ష్యంతో వర్కింగ్ గ్రూప్ సమావేశాలు జరుపుతోంది; ఒక సమావేశానికి ప్రపంచ పురాతన నగరాలలో ఒకటైన వారణాసి వేదిక కాబోతోంది. కృత్రిమ మేధ ఏం చేస్తోందంటే, ఒక సాంకేతిక మహాద్భుతంగా మాయామేయ మాంత్రిక జగత్తును సృష్టిస్తూ పురాణ, ఇతిహాస, జానపద కథల కాలంలోకి తీసుకెడుతోంది. రామాయణంలో భర్త శాపానికి గురై అహల్య శిలగా మారిపోవడం, రాముని పాదాలు తాకగానే పూర్వరూపం తెచ్చుకోవడం గురించి చదివాం; 'జగదేకవీరుని కథ' సినిమాలో జలక్రీడలాడుతున్న దేవకన్యలను చూసిన పాపానికి వారి శాపానికి ఎరై కథానాయకుడు శిలగా మారిపోవడం, ఒక వృద్ధ మహిళ అతనికి శాపవిముక్తి కలిగించడం చూశాం. త్రిశంకుని స్వర్గానికి పంపించే ప్రయత్నంలో అతణ్ణి మధ్యలోనే స్తంభింపజేసి 'త్రిశంకు స్వర్గా'న్ని సృష్టించిన విశ్వామిత్రుని పునఃసృష్టి పాటవాన్ని కథల్లో దర్శించాం. రామాయణంలో ఇంద్రజిత్తు చేసే మబ్బుచాటు మాయావి యుద్ధాన్నీ, మహాభారతంలో సైంధవుని వధ సందర్భంలో కృష్ణుడు చక్రం అడ్డేసి కృత్రిమ సూర్యాస్తమయాన్ని సృష్టించడాన్నీ తిలకించాం. తన అర్ధాంగి పార్వతి అభ్యంగన స్నానానికి వెడుతూ నలుగుపిండి నుంచి సృష్టించి కాపలాపెట్టిన బాలుడు తనను అడ్డగించినందుకు శివుడు ఆగ్రహించి అతని శిరస్సును ఖండించడం; నిజం తెలిసి అతనికి ఏనుగు తలను అతికించి, బతికించడం గురించి విన్నాం. తలలు తీసి తలలు పెట్టడంతో సహా కృత్రిమ మేధ ఇలాంటి చిత్రవిచిత్ర సన్నివేశాలను అవలీలగా సృష్టించగలుగుతోంది. అవి కపటత్వపు అంచులు తాకుతూ ప్రసిద్ధ వ్యక్తుల శీలహననానికి పాల్పడుతూ వివాదాస్పదమవుతున్నాయి; నిజమో, అబద్ధమో తెలియని త్రిశంకు స్థితికి జనాన్ని నెడుతున్నాయి. రాజకీయ నాయకులు, సినీనటులతో సహా ప్రముఖుల రూపాలనూ, గొంతులనూ వాడుకుంటూ అభ్యంతరకర సన్నివేశాలను సృష్టించడం, వారు న్యాయస్థానాలను ఆశ్రయించడం చూస్తున్నాం. పూర్తి సాంకేతిక నైపుణ్యాలూ, సాంకేతికతను బాధ్యతాయుతంగా వాడుకోవాలనే స్పృహ లేనివారికి కూడా కృత్రిమ మేధ అందుబాటులోకి రావడం వల్ల తలెత్తే ఇలాంటి వైపరీత్యాలతో కూడా పురాణ, ఇతిహాస కథలతో పోలిక కుదరడం మరో వైచిత్రి. ఉదాహరణకు, మహాభారతంలోని అశ్వత్థామతో ముడిపడిన ఒక ఉదంతాన్నే చూస్తే, కురుక్షేత్ర యుద్ధాంతంలో అతను ఉపపాండవులను వధించి పారిపోయినప్పుడు అతణ్ణి పట్టుకోవడానికి భీముడు బయలుదేరివెడతాడు; అశ్వత్థామ క్రూరుడనీ, చపలచిత్తుడనీ; అతని దగ్గర 'బ్రహ్మశిరోనామక'మనే దివ్యాస్త్రం ఉందనీ, దాని ప్రయోగమే తప్ప ఉపసంహారం అతనికి తెలియదనీ కృష్ణుడు అర్జునుడితో చెప్పి భీముని కాపాడుకోవడానికి తక్షణమే వెళ్ళాలంటాడు; ఊహించినట్టే అశ్వత్థామ దానిని ప్రయోగించడం, ప్రయోగోపసంహారాలు రెండూ తెలిసిన అర్జునుడు అదే అస్త్రంతో దానిని శాంతింపచేయబోవడం చూస్తాం. మనిషి-- తన మేధ సృష్టించిన కృత్రిమ మేధముందు తనే చిత్తవుతున్నాడు. మాంత్రికతనుంచి వాస్తవికతవైపు వెడుతున్న భ్రమలో ఉన్న మనిషిని కృత్రిమ మేధ తిరిగి మాంత్రికతవైపు మళ్ళిస్తూ పైచేయిని చాటుకుంటోంది. తను సృష్టించిన సాంకేతికత చేతిలో తనే ఓడి దిక్కులు చూసే పరిస్థితిని తెచ్చుకోవడం మనిషిని తొలినుంచి వెంటాడుతున్న శాపం.

# తృణమూల్ అల్లకల్లోలం






పగబట్టింద్రు, పడగొట్టింద్రు. పశ్చిమ బెంగాల్‌లో మమతా దీదీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) సర్కార్‌ను ఓడించి బీజేపీ అధికార పగ్గాలు చేజిక్కించుకోవటం గురించి చెప్పాలంటే ఈ రెండు మాటలు అతికినట్టుగా సరిపోతాయి. ఈ తతంగం ప్రాంతీయ శక్తులపై ఢిల్లీ సింహాసనం జరిపిన ముష్కర దండయాత్రలా కనిపించింది. 'అరయంగా కర్ణుడీల్గె ఆర్గురి చేతన్' అన్నట్టుగా బెంగాల్ టైగర్‌ను అన్నివైపుల నుంచి చుట్టుముట్టి, తీవ్ర దుష్ప్రచారం చేసి, ఎన్నికల బరిలో ఓడగొట్టారు. అయితే అంతటి తోనే బీజేపీ నాయకత్వం సంతృప్తి చెందలేదు. ముప్పయ్ ఏండ్ల కమ్యూనిస్టు కంచుకోటను బద్దలుకొట్టి మూడు విడతలు విజయవిహారం చేసిన దీదీ పార్టీ కొనసాగితే ఎప్పటికైనా ప్రమాదమేనని భావించి ఆ పార్టీని ముక్కలు ముక్కలు చేసి ఉనికి లేకుండా చేయాలనేది మోదీ అండ్ కో ప్రణాళిక. దీదీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ రూపంలో ముసలం ఒకటి టీఎంసీలో సిద్ధంగానే ఉన్నది. పార్టీలో అతడి ప్రాబల్యం మీద పెరిగిన అసమ్మతి ఇప్పుడు ఎన్నికల ఓటమి అదును చూసుకుని బుసలుకొడుతున్నది. ముందుగా టీఎంసీ ఎమ్మెల్యేల్లో చీలిక వచ్చింది. ఇపుడు ఎంపీల్లోనూ చీలిక వచ్చింది. ఇదే అదనుగా టీఎంసీలో అసమ్మతిని ఎగదోసి లబ్ధి పొందాలని బీజేపీ చూస్తున్నది. చీలిక వర్గాలు రాష్ట్ర స్థాయిలో అసెంబ్లీ స్పీకర్‌ను, కేంద్రంలో లోక్‌సభ స్పీకర్‌ను కలిసి బీజేపీ/ఎన్డీయేకు మద్దతు ఇస్తున్నామని చెప్పడం ఈ బాగోతం వెనుక ఎవరున్నదీ బయటపెడుతున్నది. లోక్‌సభలో గణాంకాల ప్రకారం బీజేపీ కొన్ని వివాదాస్పద బిల్లులు ఆమోదింపజేసుకోవాలంటే కూటమి ప్రస్తుత బలం సరిపోదు. పార్లమెంటులో అనుకున్నది సాధించాలంటే అదనపు సభ్యుల బలం కావాల్సిందే. ముఖ్యంగా నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ బిల్లు, మహిళా బిల్లుపై బీజేపీ మొండిగా ఉన్నది. పార్టీ బలం ఉన్న ఉత్తరాదిపై పట్టు బిగించేందుకు, మహిళల ఓట్లను రాబట్టుకునేందుకు ఈ రెండు బిల్లులను ఏదో విధంగా ఆమోదింప చేసుకోవా లని చూస్తున్నది. ఈ తరుణంలోనే స్వల్ప ఓట్ల తేడాతో భారీగా సీట్లు కోల్పోయిన తృణమూల్ పార్టీ బీజేపీ నాయకత్వానికి బలిపశువుగా దొరికింది. అనేక రాష్ట్రాల్లో పలు ప్రాంతీయ పార్టీలను చీల్చిన అనుభవంతో టీఎంసీలో అల్లకల్లోలం సృష్టించి ఆయారామ్ గయారామ్‌లను తనవైపు మళ్లించుకోవాలని ఆరాటపడుతున్నది. సహజంగానే ప్రాంతీయ పార్టీల్లో ఉన్న వెన్నెముక లేని నాయకుల నేతృత్వంలో నిన్నటిదాకా బద్ధశత్రువులా పోరాడిన పార్టీకి మద్దతు తెలిపేందుకు చీలికవర్గాలు పోటీ పడటం దేశ రాజకీయాల్లో విషాద పరిణామం. 2014లో 282 ఎంపీ సీట్లు సాధించిన బీజేపీ 2019లో జరిగిన ఎన్నికల్లో 303 స్థానాలతో బలాన్ని ఇతోధికంగా పెంచుకున్నది. ఈ అప్రతిహత జైత్ర యాత్రకు 2024లో బ్రేక్ పడింది. బీజేపీ గ్రాఫ్ మెజారిటీ మార్కు (272) దిగువకు పడిపోయి 240కి పరిమితమైపోయింది. దాంతో బీహార్ సీఎం నితీశ్, ఏపీ సీఎం చంద్రబాబు మద్దతుతో ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిన అగత్యం ఏర్పడింది. ఇలా మిత్రపక్షాల మీద ఆధారపడితే వారి గొంతెమ్మ కోర్కెలు తీర్చాల్సి వస్తుందనేది తెలిసిందే. ఇలా ఇతర పార్టీల మీద ఆధారపడటం బీజేపీ స్వభావానికి విరుద్ధం. ఈ తరుణంలో తృణమూల్‌లో ఫిరాయింపులు కలిసివస్తాయని చెప్పాల్సిన పనిలేదు. నితీశ్‌ను దారికి తెచ్చుకొని బీహార్‌లో బీజేపీ నేతను సీఎం గద్దెనెక్కించారు. ఇక మిగిలింది చంద్రబాబు. సొంత బలం పెంచుకొనేందుకు టీఎంసీ ఎంపీలను చీల్చేందుకు పావులు కదుపుతుండ టం బీజేపీ రాజకీయ నైతికతకు నిదర్శనం.

# విపక్షాలకు ఒకే మాట, ఒకే బాట ఏదీ?

ఢిల్లీలో సోమవారం జరిగిన ఇండియా కూటమి సమావేశంలో వాడిపోయిన ముఖంతో కనపడ్డ తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీని కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ గట్టిగా హత్తుకున్నారు. ఒక స్త్రీ మనసును మరో స్త్రీ తప్ప మరెవరు అర్థం చేసుకోగలరు? 'కొన్ని దృశ్యాలను మాటల్లో చెప్పలేం' అని సీనియర్ నాయకుడు ఒకరు వ్యాఖ్యానించారు. ఈ ఇద్దరు మహిళలను గతంలో అంతర్జాతీయ సంస్థలు దేశంలోనే అత్యంత శక్తిమంతమైన నేతలుగా అభివర్ణించాయి. సోనియా పది సంవత్సరాలకు పైగా దేశ రాజకీయాలను శాసిస్తే, మమతా బెనర్జీ 15 సంవత్సరాలు బెంగాల్ రాజకీయాలను శాసించారు. అయితే ప్రస్తుతం పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయని వారికి తెలియనిది కాదు. గత నెలలో వెలువడిన అయిదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల తర్వాత బీజేపీ వ్యతిరేక శక్తులు మళ్లీ ఢిల్లీలో సమావేశమయ్యాయి. నిన్నటి వరకూ తాము కాంగ్రెస్‌ను కూడా ఢీకొన్న విషయాన్ని మరిచిన మమతా బెనర్జీ, వామపక్షాలు జాతీయ స్థాయిలో కాంగ్రెస్‌తో చేతులు కలిపేందుకు సిద్ధమయ్యాయి. తృణమూల్ కాంగ్రెస్ అరాచక, అవినీతి పాలనపై రాహుల్‌గాంధీ ఇటీవలే తనను తీవ్రంగా విమర్శించిన విషయాన్ని మమతా బెనర్జీ మరిచిపోయినట్లే కనపడుతోంది. 'దేశంలో కాంగ్రెస్ నిర్వీర్యమైపోయింది. ఇక జాతీయ స్థాయిలో నేనే కీలక పాత్ర పోషిస్తాను' అని 2021లో ప్రధానమంత్రి పదవి గురించి కలలు కన్న విషయం కూడా ఆమెకు ఇప్పుడు గుర్తుండే అవకాశాలు లేవు. 1998లో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి కోల్‌కతాలో ఏఐసీసీ ప్లీనరీ జరుగుతున్నప్పుడు ర్యాలీ నిర్వహించి పార్టీని ప్రకటించిన బెబ్బులి మమతా బెనర్జీ ఇప్పుడు కోరలు తీసేసినట్లే కనపడుతున్నారు. లోక్‌సభ, అసెంబ్లీల్లో తృణమూల్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు ఆమెపైనే తిరుగుబాటును ప్రకటించారు. ఆమె కుడిభుజం అభిషేక్ బెనర్జీ. ఎంపీ కల్యాణ్ బెనర్జీ తదితర తృణమూల్ నేతలపై వీధుల్లో దాడులు జరుగుతున్నాయి. మమత ఒకప్పుడు ప్రత్యర్థులపై అవలంబించిన విధానాలే ఇప్పుడు ఆమెపై ప్రత్యర్థులు ప్రయోగిస్తున్నారు. కోల్‌కతా వీధుల్లో ఇప్పుడు మమతా బెనర్జీ, ఆమె వర్గీయులు అరణ్య రోదన చేస్తుంటే వారికి అండగా ఇప్పుడు కాంగ్రెస్ నేతలే నిలిచే పరిస్థితి ఎదురవుతోంది. ఈ నేపథ్యంలో అటు రాష్ట్రంలోనూ, ఇటు ఢిల్లీలోనూ బీజేపీ వంటి మహాశక్తిని ఎదుర్కోవాలంటే కాంగ్రెసే శరణ్యమని మమతా బెనర్జీ గ్రహించినట్లు కనపడుతోంది. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, వామపక్షాలు సీట్లు పెద్దగా గెలుచుకోనప్పటికీ తృణమూల్‌ను బాగా దెబ్బతీయగలిగాయి. ముర్షీదాబాద్, మాల్దా, ఉత్తర్ దినాజ్‌పూర్ లాంటి మైనారిటీల ఆధిపత్యం ఉన్న ప్రాంతాల్లో కాంగ్రెస్--వామపక్ష కూటమి తృణమూల్‌కు సంప్రదాయంగా లభించే మద్దతు రాకుండా చూశాయి. 50శాతానికి పైగా ముస్లింల జనాభా ఉన్న 32 అసెంబ్లీ స్థానాల్లో తృణమూల్ ఒక్క సీటును కూడా గెలుచుకోలేదు. జంగీపూర్ అనే నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థికి 31వేల ఓట్లు రాగా తృణమూల్ అభ్యర్థికి 10,542 ఓట్లు మాత్రమే లభించాయి. అదే కరండిఘి అనే నియోజకవర్గంలో సీపీఐ(ఎం)కు 39వేల ఓట్లు రాగా, ఆ పార్టీ అభ్యర్థిపై బీజేపీ అభ్యర్థి 20వేల ఓట్ల మెజార్టీతో గెలిచారు. బహుశా ఈ ఫలితాలు వచ్చిన తీరు మమతా బెనర్జీకి తన అహంకారం, దౌర్జన్యపూరిత ధోరణి, మిత్రపక్షాలను లెక్కచేయనితనం గురించి గుణపాఠాలు నేర్పే ఉంటుంది. అందుకే ఆమె ఇప్పుడు ఢిల్లీ వీధుల్లో కనపడుతున్నారు. ఇక దేశంలో తమ కాళ్ల కింద నేల క్రుంగిపోతున్న వామపక్షాలకు కూడా ఢిల్లీ వీధులే శరణ్యంగా మారాయి. 140 సీట్లున్న కేరళ అసెంబ్లీలో కాంగ్రెస్



నేతృత్వంలోని యూడీఎఫ్ 100 సీట్లకు పైగా గెలుచుకోవడం, బీజేపీ మూడు సీట్లు గెలుచుకోవడం, పినరయి విజయన్ కేబినెట్‌లో అత్యధిక మంత్రులు పరాజయం పాలుగావడం విస్మరించదగ్గ విషయం కాదు. అక్కడ కూడా పినరయి విజయన్ పదేళ్ల కేంద్రీకృత అహంకార పాలన, రైతులు, యువత, ఆశా వర్కర్లు తీవ్ర నిరుత్సాహానికి గురికావడం, పార్టీ కేడర్ అసంతృప్తి... వంటివి వామపక్ష కూటమి పరాజయానికి కారణమని విశ్లేషకులు అభివర్ణించారు. పినరయి విజయన్ బీజేపీతో కుమ్మక్కయ్యారని, అవినీతిపరులను ప్రోత్సహిస్తున్నారని రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి వంటి కాంగ్రెస్ నేతలు విమర్శించారు. విజయన్‌పై కేంద్ర ఏజెన్సీలు ఎందుకు విచారణ జరపలేదని ప్రశ్నించారు. ఏమైతేనేం అయిదు దశాబ్దాల తర్వాత దేశంలో ఎక్కడా అధికారంలో లేని పరిస్థితికి వచ్చిన వామపక్షాలు బీజేపీ వ్యతిరేక శక్తులతో కలిసి పనిచేయడం తప్ప తమకు మరో మార్గం లేదని గ్రహించాయి. ఇండియా కూటమి సమావేశానికి హాజరైన వామపక్ష నేతలు డి.రాజా, జాన్ బ్రిటాస్‌కు ఆ స్పష్టత ఉన్నది. దేశంలో ఉన్న ప్రస్తుత పరిస్థితిని రెండేళ్ల క్రితం మరణించిన సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి బాగా అర్థం చేసుకున్నారు. సీపీఐ(ఎం) బహిష్కరించిన ప్రసేనజిత్ బోస్‌ను కాంగ్రెస్ తన పార్టీలో చేర్చుకున్నప్పుడు 'మీ కామ్రేడ్‌ను మేము మా పార్టీలో చేర్చుకున్నాం' అని రాహుల్‌గాంధీ ఏచూరితో పరిహాసమాడారు. 'మీ వాడు, మా వాడు అనేది ఏముంది, ఈ పోరులో మనమిద్దరమూ ఒకే పడవలో ప్రయాణిస్తున్నాం' అని ఏచూరి నవ్వుతూ జవాబిచ్చారు. దేశంలో బీజేపీ అడ్డూ ఆపూ లేకుండా దూసుకువస్తున్న పరిస్థితుల్లో ఆ పార్టీని ఎదుర్కొనేందుకు అన్ని బీజేపీ వ్యతిరేక శక్తులూ సంకుచిత ధోరణి వీడి కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరాన్ని ఆయన ఎప్పుడో గ్రహించారు. ఇవాళ ఎన్డీఏలో ఉన్న పార్టీలేవీ ఎన్నికల్లో పరస్పరం పోటీపడడం లేదు. కానీ ఇండియా కూటమిలో ఉన్న పార్టీలకు ఆ మేరకు సమైక్యత లేదు. దాదాపు రెండేళ్ల తర్వాత ఢిల్లీలోని కానిస్టిట్యూషన్ క్లబ్‌లో సమావేశమైన 23 పార్టీలకు ఎంత మేరకు లక్ష్యశుద్ధి ఉన్నది? డీఎంకే, ఆమ్ ఆద్మీ పార్టీలు హాజరు కాకపోవడంలో మర్మం ఏమిటి? ఎమర్జెన్సీ అనంతరం 1977లో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు ఒకే ఎన్నికల గుర్తుపై జనతా పార్టీ పేరుతో పోటీ చేశాయి. అప్పటి చిత్తశుద్ధి, పోరాట స్ఫూర్తి ఇప్పుడు ఎన్ని పార్టీలకు ఉంది? మిత్రపక్షాలను కూడా తన సైద్ధాంతిక బాటలో నడిపించగలిగిన బీజేపీ మాదిరి కాంగ్రెస్ ఇతర పార్టీలకు సారథ్యం వహించగలదా?

ఇండియా కూటమి సమావేశం జరిగిన రెండు రోజుల తర్వాత ప్రధానమంత్రి నరేంద్రమోదీ 12 ఏళ్ల పాలన పూర్తయిన సందర్భంగా ఎన్డీఏ మిత్రపక్షాల సమావేశాన్ని ఏర్పరిచారు. పేరుకు ఇది ఎన్డీఏ సమావేశమైనా, జరుగుతోంది బీజేపీ సమావేశమే. నాగాలాండ్, మేఘాలయ, పుదుచ్చేరి వంటి చిన్న రాష్ట్రాలను పక్కన పెడితే ఎన్డీఏ పాలన అమలులో ఉన్న అతి పెద్ద రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమే. నిన్నమొన్నటి వరకు బిహార్‌లో జనతాదళ్(యు) అధినేత నితీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా ఉండేవారు. ఇప్పుడు అక్కడ కూడా బీజేపీ నేతే ముఖ్యమంత్రిగా ఉన్నారు. నితీశ్ రాజ్యసభకు రావడంతో లోక్‌సభలో ఉన్న 12 మంది జేడీ(యు) ఎంపీలకు మోదీయే నాయకుడుగా భావించవలసి ఉంటుంది. లోక్‌సభలో 28 మంది తృణమూల్ ఎంపీలు ఉండగా, ఆ పార్టీ చీఫ్ విప్ కాకోలీ ఘోష్ దస్తిదార్ నేతృత్వంలోని 20 మంది ఎంపీలు మమతా బెనర్జీపై తిరుగుబాటు చేసి తమను ప్రత్యేక గ్రూప్‌గా గుర్తించమని స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాయాలని నిర్ణయించారు. వీరు కూడా ఏ సుముహూర్తాన్నో బీజేపీలో చేరి, ఆ పార్టీ ఎంపీలుగా కాషాయ కండువా కప్పుకోక తప్పదు. అంటే బీజేపీకి తెలుగుదేశం ప్రమేయం లేకుండానే ఇప్పటికే లోక్‌సభలో పూర్తి మెజారిటీ వచ్చినట్లే లెక్క.

అంతేకాక శివసేనకు చెందిన ఏడుగురు, లోక్ జనశక్తికి చెందిన అయిదుగురు, జనతాదళ్ సెక్యులర్‌కు చెందిన ఇద్దరు, రాష్ట్రీయ లోక్‌దళ్‌కు చెందిన ఇద్దరు, ఎన్‌సీపీ పవార్ గ్రూప్‌కు చెందిన ఒక్కరు, అప్నాదళ్, హిందూస్థానీ ఆవామీ మోర్చాకు చెందిన ఇద్దరితో పాటు ఈశాన్య రాష్ట్రాలకు చెందిన ఆరుగురు ఇప్పటికే బీజేపీకి మద్దతునిస్తున్నారు. మోదీ అధికారంలోకి వచ్చాక శివసేన, ఎన్‌సీపీ, లోక్ జనశక్తి, రాష్ట్రీయ లోక సమతా పార్టీ, ఆమ్ ఆద్మీ పార్టీ, తృణమూల్ వంటి పలు ప్రాంతీయ పార్టీలను చీల్చిన ఘనత, పలువురు ఇతర పార్టీల నేతలను తమతో పాటు కలుపుకున్న ఘనత భారతీయ జనతా పార్టీకి దక్కింది. అంతే కాదు, మోదీ హయాంలోనే బీఎస్పీ, బీజేడీ, అన్నాడీఎంకేతో పాటు పలు ప్రాంతీయ పార్టీల భవితవ్యం అగమ్యగోచరంగా మారింది. మోదీకి దాసోహం అనకపోతే తమ మనుగడ కష్టమని పలు ప్రాంతీయ పార్టీలు భావించే పరిస్థితి దేశంలో నెలకొంది.

ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలన నేడు 13వ సంవత్సరంలోకి ప్రవేశిస్తున్న దృష్ట్యా ఆయన రాజకీయాలు ఇంకెంత తీవ్ర స్థాయిలో ఉంటాయో అన్న విషయమై సోషల్ మీడియాలో వ్యాఖ్యలు, కాక్రోచ్ జనతా పార్టీ వంటి పరిణామాలు, ప్రజాస్వామ్య సంస్థలు బలహీనపడడం, న్యాయవ్యవస్థ లొంగిపోయిందనే ఆరోపణలు, నీట్, సీబీఎస్ఈ వంటి సంస్థలు పరీక్షలను నిర్వహించలేని వైఫల్యంపై ఎన్ని విమర్శలు వెల్లువెత్తుతున్నప్పటికీ రాజకీయంగా మోదీ బలం రోజురోజుకూ పెరుగుతోందనే విషయాన్ని ఎవరూ కాదనలేరు. అంతర్వైరుధ్యాలను తొలగించుకోకుండా, సమాన ప్రత్యామ్నాయ దృక్పథాన్ని ఏర్పర్చుకోకుండా ఎన్ని సమావేశాలు నిర్వహించినప్పటికీ ప్రతిపక్షాలు కానీ, ఇతరేతర శక్తులు కానీ ఏ మార్పును సాధించగలుగుతాయి?

RNI:APTEL/2023/87729
ప్రశ్నించడం అందరి హక్కు
పెన్ సత్తా
PEN SATTA Telugu Daily
గురువారం 11 జూన్ 2026

## సంపాదకీయం

# అసాధారణ రికార్డు!

చరిత్రలో కొన్ని తేదీలు -ఒక దేశపు గమనాన్నే నిర్వచిస్తాయి. జూన్ 10, 2026 అలాంటిదే. నరేంద్ర మోదీ 2014 మే 26న తొలిసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసి, 2019లో రెండోసారి, 2024లో మూడోసారి విజయం సాధించి, నిరంతరాయంగా 4,399 రోజులు అధికారంలో ఉన్నారు. భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ నిర్వహించిన నిరంతర పాలన రికార్డును అధిగమించారు. 4,399 రోజులు! అంటే -పన్నెండేళ్లు నిండుగా, మూడు లోక్‌సభ ఎన్నికల్లో ప్రజాతీర్పు సాధించి భారత ప్రజాస్వామ్యంలో అత్యంత నమ్మకమైన నాయకుడిగా నిలబడ్డారు. నెహ్రూ తర్వాత ఇందిరాగాంధీ నిరంతర పాలన రికార్డు కూడా ఆయన అధిగమించారు. ఆమె పదకొండేళ్ల 59 రోజులు పాలించగా, మోదీ అంతకు మించిపోయారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా, తర్వాత ప్రధానమంత్రిగా కలిపితే 8,931 రోజులు. అంటే 24 సంవత్సరాలకు పైగా పాలన సాగించిన ఏకైక నేత మోదీయే. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత పుట్టిన మొట్టమొదటి ప్రధాని.. కాంగ్రేసేతర పార్టీ నుండి వరుసగా మూడు లోక్‌సభ ఎన్నికలు గెలిచిన తొలి నేత అన్న రికార్డులు కేవలం గణాంకాలు కావు, కోట్లాది భారతీయుల నమ్మకానికి గణిత రూపం!

మోదీ పాలన అంటే -ఒక్క వాక్యంలో చెప్పలేనంత విస్తృతమైన అనుభవం. పుష్కరకాలంలో భారతదేశం పలు రంగాల్లో అసాధారణ పరివర్తన చెందింది, సవాళ్ళూ ఎదుర్కొంది. రెండింటినీ నిజాయితీగా అర్థం చేసుకోవడమే నిజమైన విశ్లేషణ. డిజిటల్ ఇండియా ఈ దశాబ్దంలో అత్యంత విప్లవాత్మకమైన మార్పు. యూపీఐ చెల్లింపు వ్యవస్థ ప్రపంచంలో అతిపెద్ద రియల్-టైమ్ డిజిటల్ పేమెంట్ ప్లాట్‌ఫాంగా ఎదిగింది. ఒకప్పుడు పట్టణాలకే పరిమితమైన బ్యాంకింగ్ సేవలు, మారుమూల గ్రామాల్లోని చిరువ్యాపారుల చేతుల్లోకి మొబైల్ రూపంలో వచ్చాయి. 25 కోట్లమందిని పేదరికం నుండి బయటపడేయడం, భారతదేశాన్ని ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా నిలపడం మోదీ పాలన సాధించిన ముఖ్యమైన విజయాలు. జన్ ధన్ యోజన ద్వారా 50 కోట్లకు పైగా జీరో బ్యాలెన్స్ బ్యాంకు ఖాతాలు తెరవడం, స్వచ్ఛ భారత్ కింద కోట్లాది మరుగుదొడ్లు నిర్మించడం, ఉజ్వల యోజన ద్వారా పేద కుటుంబాలకు గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడం.. ఇవి సంఖ్యలపరంగా చాలా పెద్ద పథకాలు. మేక్ ఇన్ ఇండియా, ఆత్మ నిర్భర్ భారత్ నినాదాల కింద దేశీయ ఉత్పత్తిరంగాన్ని ముందుకు తీసుకెళ్ళే ప్రయత్నాలు జరిగాయి. అంతర్జాతీయ వేదికలపై భారతదేశం గళం బలపడింది. జీ20 అధ్యక్ష పదవి నిర్వహణ, అమెరికా అధ్యక్షుడితో సన్నిహిత సంబంధాలు, ఇజ్రాయెల్, యూఏఈ, జపాన్, ఆస్ట్రేలియాలతో వ్యూహాత్మక భాగస్వామ్యాలు -ఇవి మోదీ విదేశాంగ విజయాలు. కాంగ్రేసేతర నేతగా పూర్తి మెజారిటీతో అధికారానికి వచ్చిన మొట్టమొదటి ప్రధాని, రెండు పూర్తిటర్మ్‌లు పూర్తి చేసిన తొలి కాంగ్రేసేతర నేత -ఈ రికార్డులు ఆయన రాజకీయ శక్తికి నిలువుటద్దాలు!

అయితే, పన్నెండేళ్ళలో తీవ్రమైన సవాళ్లూ లేకపోలేదు. నిరుద్యోగం ఇప్పటికీ యువతను వేధించే అతిపెద్ద సమస్య. వాగ్దానాల ప్రకారం కోట్లాది ఉద్యోగాలు సృష్టించడం జరగలేదు. నోట్ల రద్దు నిర్ణయం అనూహ్యమై.. సామాన్యులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది. వ్యవసాయ రంగంలో రైతుల ఆదాయం రెట్టింపు లక్ష్యం పూర్తిగా నెరవేరలేదు. మూడు వ్యవసాయ చట్టాలను రైతుల నిరసన ముందు వెనక్కి తీసుకోవాల్సి వచ్చింది. ద్రవ్యోల్బణం, ముఖ్యంగా నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల, సామాన్య కుటుంబాల నిద్ర పాడుచేసింది. పౌర సమాజం, మీడియా, విపక్ష నాయకులపై అణచివేత ఆరోపణలు దేశీయంగా, అంతర్జాతీయంగా చర్చనీయాంశమయ్యాయి. మణిపూర్ సంక్షోభంలో కేంద్రం స్పందన ఆలస్యంగా వచ్చిందన్న విమర్శలు తప్పలేదు. ఈ విమర్శలు విస్మరించకూడనివి. ఒక నాయకుడి పూర్తి చిత్రాన్ని గీయడానికి అందం మాత్రమే కాదు, లోపాలూ అవసరం.

అయితే, ఈ రెండింటినీ దాటి ఆలోచిస్తే -ఒక ప్రజాస్వామ్య దేశంలో, ఒక నేత వరుసగా మూడుసార్లు అధికారానికి రావడమనేది చిన్న విషయం కాదు. 1984 తర్వాత ఏ పార్టీకీ పూర్తి మెజారిటీ రాలేదు. 2014లో మోదీ దాన్ని సాధించారు. 2019లో మరింత పెద్ద మెజారిటీతో తిరిగి వచ్చారు. 2024లో సంకీర్ణ ప్రభుత్వమే అయినా మూడోసారి అధికారం నిలుపుకున్నారు. భారత ఓటర్ అత్యంత తెలివైనవాడు. అతను ఎవరినైనా తిరస్కరించగలడు. ఆ ఓటర్ మూడుసార్లు మోదీని ఎన్నుకున్నాడంటే, అందులో ఏదో తరుక్కుపోని విశ్వాసం ఉంది.

నెహ్రూ 1952లో మొదటిసారి ఎన్నికై 1964 మే 27న నిర్యాణం చెందే వరకు 4,398 రోజులు పాలించారు. ఆ రికార్డును అధిగమించడం నిజంగా చారిత్రక సందర్భమే. కానీ ఈ రికార్డు ఒక్కటే మోదీ వారసత్వాన్ని నిర్ణయించదు. చరిత్రలో ఒక నాయకుడు ఎంతకాలం పాలించాడు అనేదానికంటే, ఆ పాలనలో ఎంతమంది జీవితాలు మెరుగయ్యాయనేది ముఖ్యం. ఆ కొలమానంలో -మోదీ పాలనలో డిజిటల్ సమావేశం, మౌలిక సదుపాయాల వేగం, అంతర్జాతీయ గుర్తింపు అనే మూడు స్తంభాలు బలంగా నిలబడ్డాయి. అదే సమయంలో, నిరుద్యోగం, సామాజిక సంఘర్షణ, రైతు సమస్యలు అనే మూడు సవాళ్లు ఇంకా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నాయి. ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ఈ రికార్డును "పరివర్తన యుగానికి" అద్దం పడుతున్నదిగా అభివర్ణించారు. ఆర్థిక వృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ, సాంఘిక సాధికారత, సాంకేతిక పురోగతి ఆయన పాలనలో సాధించిన ముఖ్య విజయాలుగా చెప్పారు. ఆ మాటల్లో నిజముంది. కానీ అదే సమయంలో ఒక ప్రజాస్వామ్య దేశంలో విభిన్న స్వరాలకు చోటుఉండాలి. అది మరింత బలంగా పాటించాల్సిన పాఠం కూడా ఉంది. అన్నింటికీ మించి, జూన్ 10న చరిత్ర ఒక పేజీ తిరిగింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జన్మించిన నేత, 140 కోట్ల ప్రజల విశ్వాసాన్ని మూడుసార్లు పొంది, నెహ్రూ రికార్డును అధిగమించాడు. ఇది భారత ప్రజాస్వామ్యం సాధించిన మరొక మైలురాయి. మోదీ ప్రయాణం ఇంకా కొనసాగుతోంది. గుజరాత్ సీఎంగా 2001 అక్టోబర్ 7న మొదలైన ఆయన ప్రభుత్వ సేవా ప్రయాణం, ఇప్పుడు 25వ సంవత్సరంలోకి అడుగుపెట్టింది. ఆ ప్రయాణం అంచనాకు మించిన వేగంతో, అంచనాలను మించిన సవాళ్ళతో కొనసాగింది. వచ్చే తరాలు ఈ పాలనను ఏ కళ్ళతో చూస్తాయో అనేది కాలమే చెప్పాలి. కానీ ఈ రోజు ఆ ప్రయాణానికి ఒక చారిత్రక గుర్తింపు దక్కింది!




## మనసు విసిరే మాయ వల!

"ఇతను చాలా మంచివాడు, నాకు అర్థమవుతోంది" -ఈ మాటలు ఆన్‌లైన్‌లో మూడు వారాలు మాట్లాడిన తర్వాత అంటున్నారంటే, మీ మనసు ఇప్పటికే ఒక వలలో చిక్కుకుందని అర్థం. చూసేవారికి అమాయకత్వంలా కనిపిస్తుంది. కానీ మనోవిజ్ఞాన శాస్త్రం మాత్రం.. ఇది బలహీనత కాదు, మెదడు పనిచేసే తీరు. దాన్నే "కాగ్నిటివ్ బయాస్" అంటోంది. సోషల్ మీడియా హనీట్రాప్ వార్తలు చదివినప్పుడు మనందరికీ ఒక్క సందేహం వస్తుంది. "ప్రత్యక్షంగా చూడని వ్యక్తిని ఎలా నమ్ముతారు?" అని. కానీ, ఆ "నమ్మకం" ఒక్కరోజులో రాదు. వారాల పాటు, నెలల పాటు, అతి జాగ్రత్తగా నిర్మించే వల అది.

మూడంచెల వల: హనీట్రాప్ నేరస్తులు చేసే పని ఏమీ అసాధారణం కాదు. మొదట మామూలు పరిచయం, ఒక కామెంట్, ఒక లైక్, ఒక స్నేహపూర్వక మెసేజ్. రెండో దశలో ప్రత్యేక శ్రద్ధ -"నీ ఫొటో బాగుంది", "నువ్వు చాలా స్మార్ట్" అంటూ ప్రశంసల వర్షం. మూడో దశలో దగ్గరితనం -రాత్రిపూట మాటలు, వ్యక్తిగత విషయాలు పంచుకోవడం, "నీతో మాట్లాడకపోతే నా రోజు పూర్తికాదు" అనే స్థాయికి చేర్చడం. ఈ మూడు దశలూ సహజంగా, నెమ్మదిగా జరుగుతాయి. అందుకే బాధితులకు "వలలో పడుతున్నాను" అని అనిపించదు. అనిపించేసరికి ఆలస్యమైపోతుంది.

అదృశ్యమే అతిపెద్ద ఆయుధం: ఈ క్రమంలో నేరస్తులు వాడే అతిపెద్ద తంత్రం -హఠాత్తు అదృశ్యం. కొన్నాళ్లు దగ్గరగా ఉన్నాక, అకస్మాత్తుగా కనిపించకుండా పోతారు. సమాధానమివ్వరు. ఆ నిశ్శబ్దం బాధితుల్లో విచిత్రమైన ప్రతిచర్యను రేపుతుంది. "ఏమైంది? నేనేమైనా తప్పు చేశానా? వాళ్లకి నేనంటే ఇష్టం లేదా?" అంటూ మనసు అల్లకల్లోలమవుతుంది. సరిగ్గా అదే సమయంలో, అవతలి వ్యక్తి మళ్లీ ప్రత్యక్షమై కొంచెం ప్రేమ చూపిస్తారు. ఆ క్షణంలో కలత పోయి, ఉపశమనం కలిగి, అనుబంధం మరింత బలపడుతుంది. ఇది మనస్తత్వ శాస్త్రంలో "ఇంటర్మిటెంట్ రీఇన్‌ఫోర్స్‌మెంట్" అని పిలిచే ప్రమాదకరమైన అంశం. అప్పుడప్పుడూ మాత్రమే దొరికే ప్రేమ, నిరంతరంగా దొరికే ప్రేమకంటే బలమైన వ్యసనం.

మనసు వేసే వల: మెదడు -మనకు నచ్చినదే నిజమని నమ్ముతుంది. ఎవరైనా మనతో బాగా మాట్లాడితే, వారివల్ల వచ్చే ప్రమాదాన్ని గమనించకుండా అడ్డుకుంటుంది. మన హృదయానికి నచ్చిన చిన్న చిన్న సూచనలను మాత్రమే పట్టుకుంటుంది, హెచ్చరికలను పక్కకు నెట్టేస్తుంది. ఇదే కాగ్నిటివ్ బయాస్.

సమాజం నేర్పిన ఒంటరితనం: ఇది కేవలం వ్యక్తిగత బలహీనత కాదు. మన చుట్టూ ఉన్న సమాజంలో పెరుగుతున్న భావోద్వేగ శూన్యతకు అద్దంపట్టే దృగ్విషయం. ఒకే ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులు, ఒకే పనిలో ఉన్న స్నేహితులు -భౌతికంగా దగ్గరగావున్నా, మనసులో మాట్లాడే వ్యక్తి లేక ఒంటరిగా అనిపిస్తోంది చాలామందికి. ఆ ఖాళీని నింపడానికి ఆన్‌లైన్ వైపు చూస్తున్నారు. అక్కడ వేచి ఉండే వలగాళ్లకు ఇదే అవకాశం.

మనసు లోపల హెచ్చరిక గంట: అసలు సమస్య సోషల్ మీడియా కాదు. మన అవగాహన లోపం. తెలీని వ్యక్తి గురించి మనసులో కలత మొదలైందా? నిద్ర సరిగ్గా పట్టడం లేదా? మెసేజ్ రాలేదని ఆందోళన పడుతున్నారా? -ఇవి హెచ్చరిక సంకేతాలు. ఆగండి. ఆలోచించండి. మన భావోద్వేగాలు ఎలా పనిచేస్తాయో అర్థమైనప్పుడు, ఎవరైనా వాటిని ఎలా ఆయుధంగా వాడతారో కూడా గుర్తించగలం. కాగ్నిటివ్ బయాస్‌ను అర్థం చేసుకోవడమే దాన్ని అధిగమించే మొదటి అడుగు. మెదడు మనల్ని మోసం చేయడానికి ముందే -మనం మన మెదడును అర్థం చేసుకోవాలి. అదే నిజమైన భద్రత, అదే నిజమైన రక్ష!

# సుషుప్తావస్థ వ్యవస్థకు మేల్కొలుపు!



భారతదేశ న్యాయవ్యవస్థలో అత్యున్నత స్థానంలో కూర్చున్న ఒక న్యాయమూర్తి నోటినుండి యువతను "బొద్దింకలు" అని పిలిచే మాటలు వెలువడినప్పుడు.. -ఆ దేశంలో తీవ్రమైన సంక్షోభం పేరుకుపోయిందని అర్థమవుతుంది. భారత అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ మే 15న - 'ఉద్యోగాలు రాక, వృత్తిలో చోటు దొరకక అల్లాడుతున్న యువతరం బొద్దింకల్లా మారుతున్నారు. వీళ్లే మీడియా అవుతున్నారు, సోషల్ మీడియా అవుతున్నారు, ఆర్టీఐ యాక్టివిస్టులుగా మారి అందర్నీ దాడి చేస్తున్నారు" అన్నారు. ఒక దేశపు అత్యున్నత న్యాయమూర్తి నిరుద్యోగంతో విలవిలలాడుతున్న యువతను "బొద్దింకలు" అని వ్యవహరించడం కేవలం అసభ్యత మాత్రమే కాదు -అది ఆ వ్యవస్థలో పాతుకున్న అహంకారానికి, అధికార దురహంకారానికి నిలువుటద్దం! చరిత్ర సాక్షిగా చెప్పాలంటే, అణచివేతకు గురైనవారు ఎప్పుడూ మాటకు జవాబు చేతలతో ఇస్తారు. ఆ తెల్లవారుజామున బోస్టన్ వర్సిటీలో చదువుకుంటున్న యువకుడు అభిజీత్ దీప్కే "కాక్రోచ్ జనతా పార్టీ" (సీజేపీ) పేరిట ఉద్యమానికి సోషల్ మీడియాలో శ్రీకారం చుట్టాడు. "సోమరిపోతుల మరియు నిరుద్యోగుల స్వరం" అనే నినాదంతో, "బయటవున్న బొద్దింకలకు ఆహ్వానం" అంటూ ప్రారంభమైన ఉద్యమం -కేవలం 78 గంటల్లో ఇన్‌స్టాగ్రామ్‌లో మూడు కోట్లమంది అనుచరులను సాధించింది. ఐదు రోజుల్లో పదికోట్లు దాటి, అధికారంలోవున్న బీజేపీ అధికారిక ఖాతాను మించిపోయింది. మే 22నాటికి ఇరవై కోట్ల అనుచరులకు చేరింది. ఈ సంఖ్యలు కేవలం ఒక సోషల్ మీడియా దృగ్విషయం కాదు.. ఇవి దశాబ్దాల వ్యవస్థాగత వైఫల్యానికి నిరసన చెప్పే కోట్లాది నిద్రాణ గొంతుల మేల్కొలుపు. జవాబుదారీతనం అడగడం రాజద్రోహం కాదు, అది ప్రజాస్వామ్యపు ప్రాణవాయువు.


సీజేపీ ఉద్యమం.. న్యాయమూర్తి అసభ్య వ్యాఖ్యకు జవాబుగా పుట్టుకొచ్చినదే కాదు. దానివెనుక సంవత్సరాల సంచిత వేదన ఉంది. జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష -నీట్ లీకేజీ వ్యవహారం దీనికి ప్రత్యక్ష నేపథ్యం. వైద్య విద్యలో చేరడానికి దేశవ్యాప్తంగా లక్షలాది విద్యార్థులు ఎంతో కష్టపడి చదివి, కలలు కని రాసిన ఒక పరీక్ష.. కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ అలసత్వంవల్లో, అవినీతివల్లో లీకైంది. జాతీయ పరీక్ష ఏజెన్సీ (ఎన్‌టీఏ) అడ్డుకోలేకపోయిన ఈ కుంభకోణం లక్షలాది విద్యార్థుల జీవితాలను, వారి కుటుంబాల కలలను ధ్వంసం చేసింది. పరీక్ష రద్దు చేయబడి జూన్ 21కి వాయిదా పడింది. కానీ ఈ ఒక్క సంఘటనతో ఆగిపోయివుంటే, బహుశా ఉద్యమం ఇంత పెద్దదిగా పెరిగేది కాదు. ఇది పెరిగింది ఎందుకంటే -నీట్ కుంభకోణం కేవలం లీకేజీ వ్యవహారం కాదు.. అది సంస్థాగత కుళ్లుకు అద్దంపట్టే సంఘటన. విద్య, ఆరోగ్యం, ఉద్యోగం -ప్రజల మూల హక్కులన్నీ ఒక్కొక్కటిగా వ్యవస్థ వైఫల్యానికి బలైపోతున్నాయి.

ఈ ఉద్యమంలో మరో ముఖ్య పార్శ్వం ఉంది. పౌర సమాజం, స్వచ్ఛంద సంస్థలు, ఆర్టీఐ కార్యకర్తలపట్ల గత పన్నెండేళ్లుగా అధికారంలో ఉన్న ప్రభుత్వం నిర్వహిస్తున్న వైఖరి. ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే వారిని అరెస్టు చేయడం, వేధించడం, అత్యంత తీవ్రమైన సందర్భాల్లో హత్య చేయడం.. ఇవి యాదృచ్ఛికమైన సంఘటనలు కావు, ఒక క్రమపద్ధతిలో జరుగుతున్నాయి. భిన్నాభిప్రాయాన్ని "దేశద్రోహం"గా, "రాజ్యవ్యతిరేకత"గా ముద్రవేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి మూలఘాతం. నిజమైన ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే హక్కు -అది కార్పొరేట్ సంస్థలకైనా, మీడియాకైనా, పాఠశాల పిల్లలకైనా ప్రాథమిక హక్కు. కానీ ప్రభుత్వం "అభివృద్ధి" అనే మాటను కేవలం పెద్ద వ్యాపారవేత్తలకు లైసెన్సులు ఇవ్వడంగా, పథకాలు పంచడంగా అర్థం చేసుకుంటోంది. సామాన్య ప్రజలకు, యువతకు, మైనారిటీలకు జవాబుదారీతనం అడిగే హక్కు క్రమంగా కుదించబడుతోంది. ఇక్కడ ఒక విలక్షణమైన ప్రశ్న ఉత్పన్నమవుతుంది. నిజంగా "బొద్దింక" ఎవరు? జస్టిస్ సూర్యకాంత్ "బొద్దింక" అని ముద్రవేసిన యువతా, లేదా నిజం వినే శక్తిని పోగొట్టుకున్న, ప్రజలకు దూరమైన వ్యవస్థా? ప్రకృతిలో బొద్దింకలు నిజంగా అద్భుతమైన జీవులు. అవి సమిష్టి నిర్ణయాలు తీసుకుంటాయి, సమూహంలో ఎంతమంది అయితే పెరుగుతాయో, అంత మంది కలిసి నిర్ణయించే శక్తి వాటికి పెరుగుతుంది.

ఒక చీకటి స్థలంలోకి చేరుకున్నప్పుడు, తక్కినవి కూడా అక్కడికి వస్తాయి. కొన్నిసార్లు అసాధారణంగా వెలుతురైన చోట కూడా సమిష్టి నిర్ణయానికి మొగ్గు చూపుతాయి. ఇది కేవలం జీవశాస్త్రం కాదు, ఇదీ నేటి సీజేపీ ఉద్యమానికి అచ్చమైన రూపకం. లక్షల్లో పెరుగుతున్న సంఖ్యలు, కోట్లల్లో కూడుతున్న గొంతులు.. ఇవి ఒక "కోరం" ఏర్పడిందని సూచిస్తున్నాయి. ఒకసారి ఆ కోరం ఏర్పడిన తర్వాత, చీకటిని వెలుగుగా మార్చే శక్తి సమిష్టి ఉద్యమానికి వస్తుంది. నేపాల్‌లో, బంగ్లాదేశ్‌లో యువత ఉద్యమాలు దశాబ్దాలపాటు అధికారంలో ఉన్న ప్రభుత్వాలను కూల్చిన సంఘటనలు కేవలం నాలుగేళ్ళ పాత చరిత్ర. ఆ ఉదాహరణలు భారత పాలకులకు అద్దం పడుతున్నాయి.

సీజేపీ రాజకీయ పార్టీగా నమోదు కాలేదు. ఆ దారిలో ఎంతవరకు వెళ్తుందో చెప్పలేం కూడా. ఒక ఉద్యమం యొక్క విలువ తక్షణ ఫలితంలో ఉండదు. అది లేవనెత్తిన ప్రశ్నల్లో, తెరిచిపెట్టిన సంభాషణల్లో, మేల్కొల్పిన చైతన్యంలో ఉంటుంది. జూన్ 6న న్యూఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరిగిన విశాల బహిరంగ సభలో విద్యా మంత్రికి వారంపాటు గడువిచ్చారు. మంత్రి రాజీనామా చేసినా, చేయకపోయినా, విద్యాశాఖను పునర్నిర్మించడం అంత సులభం కాదు. అదొక మంత్రి మార్పుతో మారే వ్యవహారం కాదు. ఏళ్ళ తరబడి పాతుకుపోయిన సైద్ధాంతిక వైఫల్యాన్ని, వ్యవస్థాగత కుళ్ళుని, వెనుకబాటు విధానాలని శుభ్రపరచడానికి రాజకీయ సంకల్పం అవసరం. అది ఇప్పటి వరకు కనిపించలేదు.

ఒక్క ప్రాథమిక ప్రశ్న మిగులుతుంది. 2014 నుండి అధికారంలో ఉన్న ప్రభుత్వం చేసిన వాగ్దానాలలో ఎన్నింటిని నిలబెట్టింది? అచ్చే దిన్ (మంచి రోజులు) ఎందరికి వచ్చాయి? ద్వేషాన్ని, భయాన్ని రాజకీయ సాధనంగా మార్చుకుంటూ, హిందుత్వ పేరిట రాజ్యాంగ మూలస్తంభాలను బలహీనపరుస్తూ నడుస్తున్న ప్రస్తుత వ్యవస్థ -ఎంతకాలం ప్రజలను మభ్యపెట్టగలదు? చరిత్ర పాఠాలు చెప్తాయి. అణచివేత శాశ్వతమైనది కాదు, ప్రజల సహనానికి ఒక హద్దుంటుంది. కాక్రోచ్ జనతా పార్టీ ఇప్పుడు ఆ హద్దు చేరిందని సంకేతమిస్తోంది. "బొద్దింకలు" అని పిలిచిన వారికి ఒక్క విషయం గుర్తుండాలి. అణువుపరంగా అణచివేయబడినా, పర్యావరణ విపత్తుల్లో మిగిలినా, మానవ నాగరికత కన్నా ముందే భూమిమీద ఉన్న ఈ జీవులు, తమ అస్తిత్వాన్ని సమిష్టి శక్తితో నిలుపుకుంటాయి. నిరుద్యోగంతో, వ్యవస్థ నిర్లక్ష్యంతో, పరీక్ష లీకేజీలతో, జవాబుదారీతనం లేమితో వేసారిన కోట్లాది యువత ఇప్పుడు ఆ సమష్టి శక్తిని పోగు చేసుకుంటోంది. రాజ్యాంగమిచ్చిన హక్కులను, మానవ గౌరవాన్ని, సమ న్యాయాన్ని అడగడానికి వారు "బొద్దింకలు" కావాల్సిన అవసరం లేదు. కానీ ఆ పేరును వారు గర్వంగా స్వీకరిస్తే, అది పాలకులకు తలనొప్పిగా మారే రోజు దూరంలో లేదు. ప్రజాస్వామ్యంలో ప్రజలే శక్తి. అది ఎంత కాలం అణచివేసినా, వేళ్లు తెగకుండా నేలలో నిలిచే మొక్కలా మళ్లీ తలెత్తుతుంది. ■



నిరాశావాదం మీ కలలకు, లక్ష్యాలకు మిమ్మల్ని దూరం చేసే అతి పెద్ద శత్రువు. సవాళ్లు వచ్చినప్పుడు కుంగిపోవడం కాదు, వాటిని మెట్లుగా మార్చుకోవడమే విజేత లక్షణం. పరిస్థితులు ఎంత కఠినంగా ఉన్నా, మీ మనసు లోపల వెలిగే సానుకూల జ్యోతిని ఆర్పుకోకండి. గుర్తుంచుకోండి... మీరు ఏమి విశ్వసిస్తారో అదే మీరవుతారు. ఒత్తిడిలోనూ, అపజయంలోనూ కూడా సానుకూల దృక్పదం చెదరనివ్వకండి. ఆ విశ్వాసమే మీ విజయానికి పునాది, మీ భవిష్యత్తుకు దిక్సూచి.

-మహాదేవ

వింతల్లో వింతలు

## జీబ్రాలుగా మారిన రష్యా ట్యాంకులు



మొదటి ప్రపంచ యుద్ధంలో బ్రిటన్ ఉపయోగించిన "డాజిల్" కమూఫ్లాజ్ పద్ధతిని రష్యా ఇప్పుడు ఉక్రెయిన్ డ్రోన్లను తప్పించుకోవడానికి వాడుతోంది! తెల్ల-నలుపు చారల అస్తవ్యస్త డిజైన్‌తో తమ ట్రక్కులు, సాయుధ వాహనాలను అలంకరిస్తోంది. ఈ పద్ధతి శత్రువు కంటికి కనిపించకుండా కాదు -ఏఐ నియంత్రిత కమికేజ్ డ్రోన్ల లక్ష్య గుర్తింపు వ్యవస్థను గందరగోళపరచడానికి! నిపుణులు ఇది పాక్షికంగా పనిచేయవచ్చని అంటున్నారు. అయితే ఉక్రెయిన్ కమాండర్ కొలెస్నిక్ మాత్రం -"జీబ్రాలైనా.. ఖడ్గమృగాలైనా.. దేన్నైనా తగులబెడతాం!" అంటున్నారు.

# ధోని ఎంట్రీతో రాంచీ స్టేడియం షేక్.. గ్రాండ్‌గా జార్ఖండ్ టీ20 లీగ్ స్టార్ట్!




జార్ఖండ్ స్టేట్ క్రికెట్ అసోసియేషన్ (JSCA) ఐపీఎల్ రేంజ్‌లో సరికొత్తగా ప్లాన్ చేసిన జార్ఖండ్ టీ20 లీగ్ ఈ రోజు (జూన్ 10) రాంచీలోని ఇంటర్నేషనల్ స్టేడియంలో మస్తు కలర్‌ఫుల్‌గా స్టార్ట్ అయింది. ఈ ఇనాగ్రల్ ఎడిషన్ ఓపెనింగ్ సెరిమొనీకి మన మాజీ కెప్టెన్, రాంచీ లోకల్ బాయ్ మహేంద్ర సింగ్ ధోని (MS Dhoni) చీఫ్ గెస్ట్‌గా ఎంట్రీ ఇచ్చాడు. 'తలా' గ్రౌండ్‌లోకి అడుగుపెట్టడమే ఆలస్యం.. స్టేడియంలో ఉన్న ఫ్యాన్స్ అరపులతో రాంచీ మొత్తం షేక్ అయిపోయింది.

**కంటిన్యూగా 27 మ్యాచ్‌లు:**
బీసీసీఐ గైడ్‌లైన్స్ ప్రకారం పక్కా ప్రొఫెషనల్‌గా జరుగుతున్న ఈ టోర్నమెంట్‌లో మొత్తం 6 ఫ్రాంచైజీ టీమ్స్ బరిలోకి దిగుతున్నాయి. టోటల్‌గా 27 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇక లీగ్ స్టేజ్‌లో 24 మ్యాచ్‌లు ముగిసిన˘ర్వాత జూన్ 22న రెండు సెమీ ఫైనల్స్, జూన్ 23న గ్రాండ్ ఫైనల్ మ్యాచ్ జరగనుంది.

**పోటీపడే 6 జట్లు ఇవే:**
ఛోటానాగ్‌పూర్ రాయల్స్
రాంచీ టైటాన్స్
కోయిలాంచల్ సూపర్ కింగ్స్
జంషెడ్‌పూర్ స్టీలర్స్
ధన్‌బాద్ డైమండ్స్
సంతాల్ స్ట్రైకర్స్

**కనికా కపూర్ సాంగ్స్.. ధోని ముచ్చట్లు:**
ఈ ఓపెనింగ్ సెర్మనీలో బాలీవుడ్ ఫేమస్ సింగర్ కనికా కపూర్ తన కిర్రాక్ సాంగ్స్‌తో స్టేజ్ మీద రచ్చ లేపింది. టోర్నమెంట్ ఫస్ట్ మ్యాచ్ అయిపోయాక ధోని ఈ వేడుకల్లో పాల్గొని ప్లేయర్లను విష్ చేశాడు. ధోని సింపుల్‌గా కార్ వేసుకుని స్టేడియానికి రావడం, కుర్ర ప్లేయర్లతో ముచ్చటించడం చూసి ఫ్యాన్స్ ఫుల్ ఖుష్ అయ్యారు.

స్టేడియం ఎంట్రీ ఫ్రీ: రాంచీ స్టేడియానికి వెళ్లి మ్యాచ్‌లు చూడాలనుకునే ఫ్యాన్స్ కోసం ఎలాంటి డబ్బులు కట్టకుండానే, ఎంట్రీ పూర్తి ఉచితంగా ఉంది.

లైవ్ స్ట్రీమింగ్: ఒకవేళ ఇంటి దగ్గర కూర్చుని మ్యాచ్ లని చూడాలనుకుంటే.. మొబైల్స్ లేదా టీవీల్లో Jio Hotstar jáÖ|týË, DD Sports ఛానెల్‌లో మ్యాచ్‌లు అన్నీ లైవ్ ప్రసారం అవుతున్నాయి.

# మనసంతా గోల్‌గోల




## నేటి నుంచే ఫుట్‌బాల్ ప్రపంచకప్

## బరిలో 48 దేశాలు

మన జట్టు లేదు.. మన ఆటగాళ్లు లేరు.. కానీ మజా మాత్రం ఖాయం. వాళ్లు ఆడితే మైమరిచిపోవడం గ్యారంటీ.. బంతిని వాళ్లు కిక్ చేస్తుంటే మనకి కిక్ వచ్చేస్తుంది.. గోల్ కొడితే మనసు మురిసిపోతుంది. ప్రపంచాన్ని అలరించే ఆటకు వేళైంది. గురువారం నుంచే ఫుట్‌బాల్ ప్రపంచకప్. బరిలో మెస్సి, రొనాల్డో, నెయ్‌మార్ లాంటి స్టారాధిస్టారులు.. చిరుతల్లా దూసుకెళ్లే కొత్త కుర్రాళ్లు! ఇక భూగోళమంతా బంతిలోనే!

**కప్ గెలిస్తే..**
ప్రపంచకప్ గెలిచిన జట్టుకు రూ.476 కోట్ల ప్రైజ్‌మనీ దక్కుతుంది. రన్నరప్‌గా నిలిచిన జట్టు రూ.314 కోట్లు బహుమతిగా అందుకుంటుంది. మూడో స్థానాన్ని సాధించిన జట్టు రూ.276 కోట్లు ప్రైజ్‌మనీగా పొందుతుంది.

**48 జట్లు.. 3 దేశాల్లో**
జూన్ 11 నుంచి జులై 19 వరకు జరిగే ప్రపంచకప్‌నకు అమెరికా, కెనడా, మెక్సికో ఆతిథ్యం ఇవ్వనున్నాయి. 16 నగరాల్లో ప్రపంచకప్ మ్యాచ్‌లు జరుగుతాయి. ఈసారి

రికార్డు స్థాయిలో 48 దేశాలు బరిలో నిలిచాయి. కప్ చరిత్రలో ఇన్ని దేశాలు ఆడడం ఇదే తొలిసారి. గత టోర్నీలో 32 దేశాలు పోటీపడ్డాయి. 39 రోజులు జరిగే ఈ టోర్నీలో 48 దేశాలు 12 గ్రూప్‌లుగా విడిపోయి ఆడనున్నాయి. అర్జెంటీనా డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలో దిగుతోంది. ఫ్రాన్స్, స్పెయిన్ కూడా కప్‌నకు ఫేవరెట్‌గా ఉన్నాయి.

# వారిది రెండు నాల్కల ధోరణి: సునీల్ గావస్కర్

పలువురు మాజీ ఆటగాళ్లు, కామెంటేటర్లు ఐపీఎల్, బీసీసీఐపై అక్కసు వెళ్లగక్కుతుండడాన్ని టీమ్ఇండియా మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ తప్పుబట్టారు. వారిది రెండు నాల్కల ధోరణి అని మండిపడ్డారు. ఐపీఎల్ 2026 సీజన్‌లో పలువురు విదేశీ ప్లేయర్లు తమ జాతీయ జట్టు కంటే.. ఐపీఎల్‌లో ఆడటానికే ప్రాధాన్యం ఇస్తున్నారని విమర్శలు వచ్చాయి. ముఖ్యంగా ఇంగ్లాండ్‌లో ఇలాంటి ఆరోపణలు ఇంకాస్త ఎక్కువ వినిపించాయి. ప్రధానంగా రాజస్థాన్‌కు ప్రాతినిధ్యం వహించిన జోఫ్రా ఆర్చర్‌ను వారు టార్గెట్ చేశారు. అతడు ఐపీఎల్‌లో ప్లే ఆఫ్స్‌నకు ప్రాధాన్యం ఇచ్చి న్యూజిలాండ్‌తో మొదటి టెస్ట్‌కు డుమ్మా కొట్టారన్నారు.
అలాగే ఐపీఎల్‌లో జాకబ్ బెతెల్‌కు ఎక్కువగా అవకాశాలు దక్కలేదు. దీంతో ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్ అలెస్టర్ కుక్.. అతడు ఐపీఎల్ వీడి.. కౌంటీ క్రికెట్‌కు ప్రాధాన్యం ఇవ్వడం మేలని సూచించాడు. మాజీ క్రికెటర్లైన సైమన్ డౌల్, మైకేల్ ఆర్థర్టన్ సైతం జోసెఫ్ ఆర్చర్‌ను తప్పు బట్టారు. అతడు టెస్ట్ జట్టుతో చేరకుండా.. ఐపీఎల్‌కే ప్రాధాన్యం ఇవ్వడాన్ని ప్రశ్నించారు. ఇలా విదేశీ మాజీ క్రికెటర్లు.. ఐపీఎల్, బీసీసీఐపై విషం కక్కుతుండడాన్ని సునీల్ గావస్కర్ ఓ ఆంగ్ల పత్రికకు రాసిన వ్యాసం ద్వారా ఎండగట్టారు. 'ఆదాయం విషయానికొచ్చేసరికి వారంతా తిరిగి బీసీసీఐని ఆశ్రయిస్తారు. ఎందుకంటే వారి జాతీయ జట్టు.. ఆడిన క్రికెట్ మ్యాచ్‌ల కంటే.. ఇండియన్ క్రికెట్, భారత అభిమానుల వల్లే వారి ఖజానా ఎక్కువగా నిండుతోంది' అని చురకలంటించాడు.

**'అది వారికి సరదా..'**
అలాగే ఐపీఎల్‌లో విదేశీ ఆటగాళ్లు ఆడితే ఆయా బోర్డులకు దక్కే వాటాల గురించి గావస్కర్ ప్రస్తావించారు. 'తమ ఆటగాళ్లు జాతీయ జట్టుకు ఆడకుండా.. ఐపీఎల్‌కు ప్రాధాన్యం ఇస్తున్నారని ఫిర్యాదులు చేయడం వారికి కాలక్షేపం. కానీ తమ దేశానికి చెందిన ప్రతి ఆటగాడు అందుకుంటున్న మొత్తంలో తమ క్రికెట్ బోర్డులకు దక్కే 10 శాతం వాటా గురించి మాత్రం ఒక్క మాట కూడా మాట్లాడరు' అని తూర్పారబట్టాడు.



# పింక్ వైబ్స్‌లో నభా నటేష్... ఫ్యాన్స్‌ను ఫిదా చేసిన లక్కీ లుక్!

టాలీవుడ్ 'ఇస్మార్ట్ బ్యూటీ' నభా నటేష్ తన సరికొత్త ఫోటోషూట్‌తో ఇంటర్నెట్‌లో సెన్సేషన్ సృష్టిస్తోంది. సాంప్రదాయ దుస్తుల్లో ఆమె దేవకన్యలా మెరిసిపోతున్న స్టూడియో పోర్ట్రెయిట్ పిక్స్ ఇప్పుడు సోషల్ మీడియాను ఊపేస్తున్నాయి. కేవలం మోడ్రన్ దుస్తుల్లోనే కాదు, ట్రెడిషనల్ లుక్‌లోనూ తనను కొట్టేవారే లేరని ఈ కన్నడ కస్తూరి నిరూపించింది. "ష్ట్రవ ంశీట్అవంం శీట ంఱఎజూశ్రీఎ ఎవఱఅస్త్ర" అంటూ నభా పెట్టిన క్యాప్షన్, ఆమె క్యూట్ స్మైల్ అభిమానులను తెగ ఆకట్టుకుంటున్నాయి. ఆ విశేషాలు ఇప్పుడు చూద్దాం.

**దేవకన్యలా మెరిసిన ఇస్మార్ట్ పాప:**
ఈ లేటెస్ట్ ఫోటోషూట్‌లో నభా నటేష్ వేసుకున్న కాస్ట్యూమ్ చాలా రిచ్‌గా, క్లాసిక్‌గా ఉంది. ప్యాస్టెల్ డస్టీ-రోజ్ కలర్ జార్జెట్ చీరపై చేసిన జర్దోజీ ఎంబ్రాయిడరీ, చిన్న చిన్న క్రిస్టల్ డిజైన్స్ ఆమెకు రాయల్ లుక్ తెచ్చిపెట్టాయి. ఇక దీనికి మ్యాచింగ్‌గా బంగారు తీగలతో హెవీగా వర్క్ చేసిన షీర్ బ్లౌజ్, దానికి ఉన్న టాసెల్ స్లీవ్స్ డ్రెసింగ్ స్టైల్‌ను మరింత నెక్ట్స్ లెవెల్‌కు తీసుకెళ్లాయి.

**ముత్యాల హారం.. తలలో గులాబీలు:**
ఈ ట్రెడిషనల్ లుక్‌కు తగ్గట్టుగా నభా జ్యువెలరీ సెలక్షన్ కూడా అద్భుతంగా ఉంది. మెడలో కుందన్ పెండెంట్ ఉన్న ముత్యాల చోకర్ నెక్లెస్, చేతులకు సాంప్రదాయ బంగారు గాజులు ధరించింది. వీటన్నింటికీ మించి, తన జుట్టును వెనక్కి చక్కగా లో-బన్‌లా ముడివేసి, దానికి అలంకరించిన తాజా పింక్ గులాబీ పువ్వులు ఆమె అందాన్ని రెట్టింపు చేశాయి. లైట్ మేకప్, న్యూడ్-పింక్ లిప్‌స్టిక్‌తో నభా వెలిగిపోయింది.

**2026లో రెండు భారీ పాన్ ఇండియా సినిమాలు:**
'ఇస్మార్ట్ శంకర్' సినిమాతో రామ్ పోతినేని సరసన నటించి టాలీవుడ్‌లో తిరుగులేని క్రేజ్ తెచ్చుకున్న నభా నటేష్, ప్రస్తుతం తన కెరీర్‌లో అత్యంత కీలకమైన దశలో ఉంది. ఆమె నటిస్తున్న రెండు భారీ సినిమాలు నాగబంధం, స్వయంభూ ఈ ఏడాది రిలీజ్ కు సిద్ధంగా ఉన్నాయి. ఇక ఈ రెండు సినిమాలు ఆమె కెరీర్‌ను మరో మలుపు తిప్పడం ఖాయంగా కనిపిస్తోంది.గ్లామర్ షోతో కుర్రాళ్ల గుండెల్లో మంటలు పెట్టే నభా నటేష్, ఇలా పద్ధతైన పట్టుచీర లాంటి సాంప్రదాయ లుక్‌లో కనిపించేసరికి ఫ్యాన్స్ ఫిదా అయిపోతున్నారు. ఇన్స్టాగ్రామ్‌లో ఈ ఫోటోలు పెట్టిన కొద్దిసేపట్లోనే లక్షల్లో లైకులు, కామెంట్ల వర్షం కురుస్తోంది. అటు నటనలో, ఇటు ఫ్యాషన్‌లో ఎప్పటికప్పుడు తన వైవిధ్యాన్ని చూపిస్తున్న ఈ ఇస్మార్ట్ బ్యూటీ రాబోయే పాన్ ఇండియా సినిమాలతో బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి మ్యాజిక్ చేస్తుందో చూడాలి.



ఆధునిక పవర్ డ్రెస్సింగ్ లుక్‌తో చిక్ ఇండోర్ పోర్ట్రెయిట్‌లో రుక్సార్ ధిల్లాన్ స్టన్స్

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com